# 2లక్షల కోట్ల పెట్టుబడులు..

25 బిలియన్? డాలర్లు) పెట్టుబడులను ఆకర్షించడం, అలాగే ఈ రంగంలోనే సుమారు 5 లక్షల ఉద్యోగాల కల్పనను లక్ష్యంగా పెట్టుకుంది. లైఫ్? సైన్సెస్? రంగంలో ఇన్నోవేషన్? ఫండ్?, నైపుణ్యాభివృద్ధి, వ్యాక్సిన్? క్యాపిటల్? ఆఫ్? ది వరల్డ్?, లైఫ్? సైన్సెస్? గ్రిడ్?, మెడిక ల్? డివైజ్? పార్క్?, ఈజ్? ఆఫ్? డూయింగ్? బిజినెస్? సహా పలు అంశాలతో పాలసీని రూపొందించింది. రాష్ట్ర ఆర్థిక వ్యవస్థలో లైఫ్? సైన్సెస్? రంగం వాటాను మరింత పెంచేలా ప్రత్యేక ప్రణాళికను ప్రభుత్వం సిద్ధం చేసింది. ప్రస్తుతం రూ.73వేల కోట్లుగా ఉన్న పెట్టుబడులను వచ్చే ఐదేళ్లలో రూ.2లక్షల కోట్లకు తీసుకెళ్లాలని లక్ష్యంగా పెట్టుకుంది. ఈ రంగంలో పెట్టుబడులు పెట్టే కంపెనీలకు అవసరమైన భూమి రిజిస్ట్రేషన్?కు సంబంధించిన స్టాంప్? డ్యూటీని 100 శాతం రాయితీగా ఇవ్వనున్నారు. మరోవైపు పారిశ్రామిక అవసరాలకు వినియోగించుకున్న విద్యుత్?కు చెల్లించిన మొత్తంలో(మొదటి 5 ఏళ్ల కాలానికి)యూనిట్?కు ఒకటి నుంచి రెండు రూపాయల వరకు రీయంబర్స్?మెంట్? చేయనున్నట్టు పాలసీలో పొందుపర్చారు.

మూలధన పెట్టుబడిపై రాయితీలు..

కంపెనీలకు మూలధన పెట్టుబడి పై వివిధ స్లాబుల్లో రాయితీలను ఇవ్వనున్నారు. అలాగే కంపెనీలు ఉత్పత్తిని ప్రారంభించి, వ్యాపారం మొదలయ్యాక కంపెనీలు పెట్టిన మూలధన పెట్టుబడి తిరిగి వచ్చే వర కు లేదా మొదటి 5–7 ఏళ్ల వరకు రాష్ట్ర వస్తు–సేవల పన్నును ప్రభుత్వం తిరిగి చెల్లించాలని నిర్ణయించింది. ఉద్యోగ భద్రత కింద ఉద్యోగులకు కంపెనీ చెల్లించే ఈపీఎ??ఫలోనూ ప్రభుత్వం కొంత సాయం అందించనుంది. ఇక డేటా ఆధారిత ఆరోగ్య సేవలు, గోప్యతా ప్రమాణాలు, డిజిటల్? హెల్త్? రికార్డులు, స్టార్ట్?పలు, ఇతరత్రా పరి?శోధనల కోసం రూ.100 కోట్ల ప్రారంభ నిధి ప్రారంభం, దీనిని భవిష్యత్?లో రూ.1000 కోట్ల వరకు విస్తరించేలా ప్రత్యేక లైఫ్? సైన్సెస్? ఇన్నోవేషన్? ఫండ్? ఏర్పాటుచేయనున్నారు. అలాగే భవిష్యత్? మానవ వనరుల తయారీ కోసం 'తెలంగాణ స్కూల్? ఆఫ్? లైఫ్? సైనట?స?స'ను కూడా ఏర్పాటుచేయనున్నారు. లైఫ్? సైన్సెస్? పార్కుల్లో 24 గంటలపాటు కార్యకలాపాలకు అనుమతిని ఇవ్వనున్నారు. పరిశ్రమల స్థాపనకు అవసరమైన భూమిని రాయితీ ధర కింద అందించనుంది. మౌలిక సౌకర్యాలను కల్పి ంచనుంది. భారత్? ఫ్యూచర్? సిటీలో గ్రీన్? ఫార్మాసిటీని ఏర్పాటుచేయనున్నట్టు పాలసీలో పేర్కొన్నారు. మొత్తంగా 2030 నాటికి తెలంగాణను ప్రపంచంలోనే టాప్? ఐదు లైఫ్? సైన్సెస్? క్లస్టర్లలో ఒకటిగా నిలిపడమే లక్ష్యంగా ప్రభుత్వం ఈ పాలసీని రూపొందించింది.

# తెలంగాణకు భారీ పెట్టుబడులు

రూ. 6,000 కోట్ల పెట్టుబడితో స్మాల్ మాడ్యులర్ రియాక్టర్ (ాఝశ్రీశ్రీ వీశీఎబశ్రీఝతీ =ఝఓశీతీ -- ాఏ=) ఆధారిత విద్యుత్ ప్రాజెక్టును అభివృద్ధి చేసేందుకు ఈ సంస్థ ఆసక్తి (ఱఇఱతీవంంఱశీఅ శీట ×ఓవతీవర్) చూపింది. సంప్రదాయ అణు విద్యుత్ ప్లాంట్లతో పోలిస్తే ఇవి పరిమాణంలో చిన్నవిగా, అత్యంత సురక్షితంగా మరియు తక్కువ స్థలంలోనే ఎక్కువ విద్యుత్తును ఉత్పత్తి చేయగలవు. పర్యావరణ హితమైన ఇంధన వనరుల వైపు తెలంగాణ అడుగులు వేయడానికి ఈ ప్రాజెక్ట్ ఒక పునాది కానుంది.

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దావోస్ పర్యటన ద్వారా రాష్ట్రానికి కేవలం భారీ పరిశ్రమలే కాకుండా, అత్యాధునిక సాంకేతికతను కూడా తీసుకువస్తున్నారు. స్టీల్ రంగంలో రష్మి గ్రూప్ పెట్టుబడులు, విద్యుత్ రంగంలో అణు ఇంధన ప్రయోగాలు రాష్ట్రాన్ని దేశంలోనే అగ్రగామిగా నిలబెట్టే అవకాశం ఉంది. ఈ తరహా విదేశీ మరియు స్వదేశీ పెట్టుబడులు రావడం వల్ల రాష్ట్ర జీడీపీ పెరగడమే కాకుండా, అనుబంధ పరిశ్రమలు కూడా అభివృద్ధి చెంది స్థానిక ఆర్థిక వ్యవస్థ బలోపేతం అవుతుంది. రాబోయే రోజుల్లో ఈ ప్రాజెక్టులు క్షేత్రస్థాయిలో ప్రారంభమైతే తెలంగాణ పారిశ్రామిక చిత్రం పూర్తిగా మారిపోనుంది.

# మిర్చి అధరహో!

ొంతకాలంగా క్వింటాలు రూ.14 వేల నుంచి రూ.15 వేల వరకు మాత్రమే కొంటున్న వ్యాపారులు వారం రోజుల వ్యవధిలో ధరను రూ.1,500 నుంచి రూ.4 వేల వరకు పెంచి కొనుగోలు చేయడం విశేషం. ఈ నెల 18న రూ.15,850 పలికిన మిర్చి.. 19న రూ.16,300, 20న రూ.17,600 తాజాగా బుధవారం రూ.20 వేలు పలికింది. మిర్చికి అత్యధిక ధర పలకడం ఈ సీజన్?లో ఇదే ప్రథమం. 2023లో క్వింటాలుకు రూ.25 వేలు రికార్డు ధర పలకగా 2024, 2025లో ధరలు పడిపోతూ వచ్చాయి. ఉమ్మడి ఖమ్మం జిల్లాలో ఈ ఏడాది మిర్చి పంటను తక్కువగా సాగు చేయడంతో పాటు నల్ల తామర పురుగు, ఇతర తెగుళ్ల బెడద నేపథ్యంలో దిగుబడి తగ్గుతుందన్న అంచనా మేరకు వ్యాపారులు మార్కెట్?కు వచ్చిన పంటను వచ్చినట్టు కొంటున్నారు. గతంలో రూ.12 వేల నుంచి రూ.14 వేలలోపే పలకడంతో గిట్టుబాటు ధర దక్కక రైతులు తీవ్రంగా నష్ట పోయారు. దీంతో ప్రస్తుతం పెరుగుతున్న ధరలు రైతుల్లో ఆశలు రేకెత్తిస్తున్నాయి. ఫిబ్రవరి నుంచి మిర్చి పంట మార్కెట్?కు పోటెత్తనున్న నేపథ్యంలో ధర రూ.20వేలకు తగ్గకుండా ఉంటేనే గిట్టుబాటు అవుతుందని రైతులు పేర్కొంటున్నారు.

## మాదక ద్రవ్యాల నియంత్రణ, రహదారుల భద్రతపై

# పటిష్ట చర్యలు చేపట్టాలి




### జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్

**భద్రాద్రి కొత్తగూడెం జనవరి 21**

జిల్లాలో మాదక ద్రవ్యాల నియంత్రణకు పటిష్టమైన చర్యలు చేపట్టాలని, మాదకద్రవ్యాలు, డ్రగ్స్ వినియోగం వల్ల కలిగే నష్టాలపై ప్రజల్లో విస్తృత స్థాయిలో అవగాహన కల్పించాలని జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు. బుధవారం ఐడీఓసీ కార్యాలయం సమావేశ మందిరంలో జిల్లా స్థాయి నార్కోటిక్ కంట్రోల్ కమిటీ సమావేశాన్ని నిర్వహించారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో గంజాయి సాగు నివారణ, మాదకద్రవ్యాల వాడకం నియంత్రణకు శాఖల వారిగా చేపట్టవలసిన కార్యక్రమాలపై సంబంధిత శాఖల అధికారులతో విస్తృతంగా చర్చించారు. గంజాయి సాగు అరికట్టేందుకు ఫ్లయింగ్ స్క్వాడ్స్ ద్వారా నిరంతర పర్యవేక్షణ, తనిఖీలు చేపట్టాలని, రోజువారి తనిఖీ వివరాలను తప్పనిసరిగా నివేదించాలని అధికారులను ఆదేశించారు. విద్యాసంస్థలు, కళాశాలల్లో మాదకద్రవ్యాల వినియోగం వల్ల కలిగే దుష్ప్రభావాలపై విస్తృత స్థాయిలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని, మాదకద్రవ్యాలను వినియోగిస్తున్న వారిని గుర్తించి వారికి తగిన కౌన్సిలింగ్ అందించాలని తెలిపారు. అయినప్పటికీ మాదకద్రవ్యాల వినియోగం కొనసాగిస్తే చట్టపరమైన కఠిన చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు.

గ్రామీణ ప్రాంతాల్లో సారా తయారీపై నిఘా మరింత పెంచాలని ఆదేశించారు. పోలీస్ శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న చైతన్యం కార్యక్రమాన్ని సమర్థవంతంగా అమలు చేస్తున్నందుకు పోలీస్ శాఖ అధికారులను జిల్లా కలెక్టర్ అభినందించారు. చైతన్యం కార్యక్రమంలో భాగంగా బ్లడ్ డొనేషన్ క్యాంపులు నిర్వహిస్తూ, మాదకద్రవ్యాల వినియోగం రక్తదానంపై కలిగే దుష్ప్రభావాలపై ప్రజలకు అవగాహన కల్పించాలని తెలిపారు. రక్త నిల్వలు తక్కువగా ఉన్న సందర్భాల్లో ముందుగానే సమాచారం అందించడం ద్వారా విస్తృత స్థాయిలో రక్తదాన శిబిరాలు నిర్వహించాలని వైద్య శాఖ అధికారులను ఆదేశించారు. గంజాయి అక్రమ రవాణాపై కఠిన చర్యలు చేపట్టాలని, ముఖ్యంగా భద్రాచలం బ్రిడ్జి ప్రాంతం నుండి అక్రమ రవాణా జరగకుండా పటిష్టమైన నిఘా వ్యవస్థను ఏర్పాటు చేయాలని తెలిపారు. ఇందుకు అవసరమైన అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించే విధంగా తగిన చర్యలు చేపట్టాలని సూచించారు. యువత నిరుద్యోగం కారణంగా అడ్డదారులు తొక్కకుండా ఉపాధి అవకాశాలు కల్పించే విధంగా జిల్లాలో నిర్వహిస్తున్న ఓరియంటేషన్ కార్యక్రమాలను సద్వినియోగం చేసుకునేలా అవగాహన కల్పించాలని అధికారులను ఆదేశించారు. అనంతరం జిల్లా స్థాయి రహదారుల భద్రత కమిటీ సమావేశాన్ని సంబంధిత శాఖల అధికారులతో కలిసి నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ పాఠశాలలు, కళాశాలల్లో రహదారుల భద్రతపై విస్తృత స్థాయి అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని తెలిపారు. జిల్లాలో ఎక్కువ ప్రమాదాలు డ్రంక్ అండ్ డ్రైవ్, రాష్ డ్రైవింగ్, హెల్మెట్ ధరించకపోవడం, ఓవర్ స్పీడ్ వంటి కారణాల వల్ల జరుగుతున్నాయని, వాటి నియంత్రణకు పటిష్టమైన చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. రవాణా శాఖ అధికారులు డ్రైవింగ్ లైసెన్సులు జారీ చేసే సమయంలో కఠినమైన పర్యవేక్షణ చేపట్టాలని సూచించారు. రహదారుల భద్రత అవగాహన కోసం ప్రధాన కూడళ్లలో వాలంటీర్లను ఏర్పాటు చేసి, వారికి అవసరమైన మైకులు, హెల్మెట్లు అందించడం జరుగుతుందని తెలిపారు. ప్రధాన కూడళ్లలో హెల్మెట్, సీట్ బెల్ట్ వినియోగంపై మైకుల ద్వారా అవగాహన కల్పించాలని ఆదేశించారు.

పాఠశాలలు, కళాశాలల్లో ట్రాఫిక్ నిబంధనలపై చార్ట్?లు ఏర్పాటు చేసి అవగాహన కల్పించాలని, ప్రతి పాఠశాలలో రోడ్ సేఫ్టీ కెప్టెన్ను నియమించాలని, ప్రతి వారం ప్రతి ప్రభుత్వ హైస్కూల్?లో రహదారుల భద్రతపై ప్రసంగాలు నిర్వహించేలా తగిన చర్యలు చేపట్టాలని తెలిపారు. జిల్లాలో ప్రమాదాలకు అధికంగా లోనయ్యే టాప్--20 ప్రమాదకర ప్రాంతాలను (బ్లాక్ స్పాట్స్) గుర్తించడం జరిగిందని జిల్లా కలెక్టర్ తెలిపారు. ఈ ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన కాన్వెక్స్ మిర్రర్లు, హెచ్చరిక సూచిక బోర్డులు, వేగ నియంత్రణ చర్యలు అమలులో ఉన్న పరిస్థితిని సమీక్షించారు. ఎన్?హెచ్--30 పరిధిలోని రామవరం సమీపంలోని బ్లైండ్ కర్వ్, భద్రాచలం ఆలయ రోడ్డులో పాదచారుల భద్రత, కుకునూరు రోడ్డులో రహదారి పరిస్థితులు, అక్కడ అమలవుతున్న భద్రతా ఏర్పాట్లపై ప్రత్యేక దృష్టి సారించాలని సంబంధిత ఇంజనీరింగ్ శాఖల అధికారులను ఆదేశించారు. ప్రమాదాలకు ఆస్కారం లేకుండా అదనపు హెచ్చరిక బోర్డులు, రోడ్డు మార్కింగులు, వెలుతురు సదుపాయాలు, అవసరమైన చోట వేగ నియంత్రణ చర్యలు మరింత బలోపేతం చేయాలని సూచించారు.

ప్రశాంతి నగర్ గ్రామపంచాయతీ పరిధిలోని రైల్వే క్రాసింగ్ వద్ద రోడ్ కనెక్టివిటీ కోసం రైల్వే అధికారులతో సమన్వయం చేసుకుని రోడ్డు నిర్మాణానికి చర్యలు చేపట్టాలని ఆదేశించారు. భద్రాచలం ప్రభుత్వ ఆసుపత్రి ఎదురుగా ఎటువంటి వాహనాలు నిలపకుండా కఠిన చర్యలు చేపట్టాలని, ఓవర్ లోడ్?తో వెళ్తున్న వాహనాలను గుర్తించి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని తెలిపారు. రహదారుల వెంట పెరిగిన పిచ్చి మొక్కలు తొలగించేందుకు అత్యాధునిక పరికరాలు సమకూర్చి అవసరమైన నివేదిక సమర్పించాలని అధికారులను ఆదేశించారు.

జాతీయ రహదారులపై ప్రమాదాలు జరగకుండా నిరంతర పర్యవేక్షణ చేపట్టాలని, ప్రమాదాలు ఎక్కువగా జరిగే ప్రాంతాల్లో అవసరమైన సూచిక బోర్డులు ఏర్పాటు చేయాలని తెలిపారు. ప్రమాదాల సమయంలో బాధితులను రక్షించేందుకు ప్రజలు ముందుకు వచ్చేలా గుడ్ సమరిటన్ కార్యక్రమం అమలు చేస్తున్నామని, ప్రమాద బాధితులకు తక్షణ సహాయం చేసి ప్రాణాలు కాపాడిన గుడ్ సమరిటన్?లకు రూ.25,000 ప్రోత్సాహక బహుమతి అందజేయడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ తెలిపారు. ఈ సందర్భంగా గుడ్ సమరిటన్ పోస్టర్?ను జిల్లా కలెక్టర్ ఆవిష్కరించారు. ఈ సమావేశం లో జిల్లా రవాణా శాఖ అధికారి భూషిత్ రెడ్డి, ఎక్సైజ్ సూపరింటెంట్ జానయ్య, ఆర్ అండ్ బి డి నాగేశ్వరరావు, వ్యవసాయ శాఖ అధికారి బాబురావు, పంచాయతీరాజ్ శ్రీనివాస్,ఇంటర్మీడియట్ అధికారి వెంకటేశ్వర్లు, పోలీస్ శాఖ అధికారులు, వైద్య శాఖాధికారులు, సంభంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# తెలంగాణ లో సంచలనం రేపుతున్న 'నైనీ కోల్ బ్లాక్' వివాదం ఏంటి ?

తాము గనిని సందర్శించినా అధికారులు సర్టిఫికేట్ ఇవ్వడం లేదని, కావాలనే కొన్ని నిర్దిష్ట కంపెనీలకు మేలు చేసేలా అధికారులు వ్యవహరిస్తున్నారని పలువురు కాంట్రాక్టర్లు ఆరోపించడంతో ఈ వ్యవహారం రాజకీయ రంగు పులుముకుంది.

ఈ వివాదం వెనుక అధికార పక్షానికి చెందిన కొందరు మంత్రుల ఒత్తిడి ఉందనే ఆరోపణలు వెల్లువెత్తాయి. తమకు కావాల్సిన కంపెనీలకే టెండర్ దక్కేలా నిబంధనలను అడ్డం పెట్టుకుని ఇతరులను పోటీ నుంచి తప్పిస్తున్నారని ప్రతిపక్షాలు మరియు కొన్ని సంస్థలు గళమెత్తాయి. ఈ ఆరోపణల నేపథ్యంలో ప్రభుత్వంపై విమర్శలు రావడంతో, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క రంగంలోకి దిగి పారదర్శకత కోసం సదరు టెండర్ నోటిఫికేషన్?ను రద్దు చేస్తున్నట్లు ప్రకటించారు. దీనివల్ల రాష్ట్రానికి రావాల్సిన బొగ్గు సరఫరాలో జాప్యం జరుగుతుందనే ఆందోళన వ్యక్తమవుతోంది. మరోవైపు, ఈ వివాదంలో కేంద్ర ప్రభుత్వం జోక్యం చేసుకోవడం పరిస్థితిని మరింత ఉత్కంఠభరితంగా మార్చింది. సింగరేణికి కేటాయించిన బ్లాకుల్లో తవ్వకాలు జరపకుండా కాలయాపన చేస్తే లేదా అక్రమాలకు పాల్పడితే, ఆ గనులను వెనక్కి తీసుకోవడమే కాకుండా సింగరేణి నిర్వహణను కేంద్రమే చూసుకోవాల్సి ఉంటుందని హెచ్చరికలు జారీ చేసింది. అటు రాష్ట్ర ప్రభుత్వం, ఇటు కేంద్రం మధ్య ఈ నైనీ బ్లాక్ ఒక యుద్ధ క్షేత్రంగా మారింది. ఈ వివాదం త్వరగా సమసిపోకపోతే సింగరేణి ప్రతిష్ట దెబ్బతినడమే కాకుండా, రాష్ట్ర విద్యుత్ అవసరాలకు బొగ్గు కొరత ఏర్పడే ప్రమాదం ఉంది.

## ఇంటి వద్దే క్యూఆర్ తొలి

# కేసు నమోదు

ఈ కొత్త ఒరవడి వల్ల ప్రజలకు పోలీస్ వ్యవస్థపై నమ్మకం పెరగడమే కాకుండా, బాధితులు నిర్భయంగా ఫిర్యాదు చేసే వాతావరణం ఏర్పడుతుంది. ఫిర్యాదు చేయడానికి వెనకాడే వర్గాలకు ఇది ఎంతో మేలు చేస్తుంది. సాంకేతికతను జోడించి, క్షేత్రస్థాయిలో పోలీసుల స్పందనను వేగవంతం చేయడం ద్వారా నేరాల అదుపులో తెలంగాణ పోలీసులు దేశానికే ఆదర్శంగా నిలుస్తున్నారు. సైబరాబాద్?లో ప్రారంభమైన ఈ విధానం, త్వరలోనే రాష్ట్రవ్యాప్తంగా విస్తరించి సామాన్యులకు మరింత చేరువయ్యే దిశగా అడుగులు పడుతున్నాయి

## మహిళా సంఘాలకు ఎలక్ట్రిక్ బస్సులు

హైదరాబాద్? సిటీ: గ్రేటర్?లోని మహిళా స్వయం సహాయక సంఘాలకు ఎలక్ట్రిక్? బస్సులు(ఱశ్రీవఓతీఱష ఎబంవం) ఇవ్వనున్నట్టు జిల్లా ఇన్?చార్జ్? మంత్రి పొన్నం ప్రభాకర్?(వీఱఅఱర్వతీ అఅ-ఎష్టుతీస్త్రవ ాశీఅఝఎ ాతీఝఎష్టుఝతీ) తెలిపారు. గ్రామీణ ప్రాంతాల్లోని సంఘాలకు బస్సుల ద్వారా అదనపు ఆదాయం వచ్చేలా ప్రయత్నించి సక్సెస్? అయ్యామని, నగరంలో కూడా తొలి దశలో 40 నుంచి 50 సంఘాలకు బస్సులు ఇస్తామన్నారు. మరో 19 రోజుల్లో మహానగర పాలకమండలి గడువు ముగియనున్న నేపథ్యంలో బుధవారం మేయర్? గద్వాల్? విజయలక్ష్మి,

డిప్యూటీ మేయర్? మెతె శ్రీలతారెడ్డిలతో కలిసి జీహెచ్?ఎంసీ ప్రధాన కార్యాలయంలో జోనల్?, డిప్యూటీ కమిషనర్లు, ఉన్నతాధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. హెచ్?-సిటీ, ఎస్?ఎన్?డీపీ, ఎస్?ఆర్?డీపీ తదితర ప్రాజెక్టులతోపాటు వివిధ విభాగాల అధికారులు నగరంలో జరుగుతోన్న అభివృద్ధి పనులు, ఇతర అంశాలను పవర్? పాయింట్? ప్రజంటేషన్? ద్వారా వివరించారు. నగరంలో ప్రస్తుతం 72,942 స్వయం సహాయక సంఘాలున్నాయని, వీటి సంఖ్య లక్షకు పెంచేలా..

ప్రతి పేద మహిళ సంఘంలో చేరేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఐదేళ్లపాటు పాలకమండలికి సహకరించిన అధికారులు, ప్రజలకు ఈ సందర్భంగా విజయలక్ష్మి కృతజ్ఞతలు తెలిపారు. స్వచ్ఛతలో హైదరాబాద్?ను దేశంలోనే అగ్రభాగాన నిలిపేందుకు పారిశుధ్య పర్యవేక్షణ బాధ్యతలు ఇంజనీర్లకు అప్పగించామని కమిషనర్? కర్ణన్? చెప్పారు. ఈ సందర్భంగా 22మందికి కారుణ్య నియామక పత్రాలు అందజేశారు.

## మున్సిపల్ కమిషనర్ ల బదిలీలు

తెలంగాణ రాష్ట్రంలో మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో పురపాలకశాఖ కీలక నిర్ణయం తీసుకుంది. రాష్ట్రవ్యాప్తంగా 47 మంది మున్సిపల్ కమిషనర్లను బదిలీ చేస్తూ అధికారిక ఉత్తర్వులు జారీ చేసింది.ఈ మున్సిపల్ ఎన్నికల ప్రక్రియను.. నిష్పక్షపాతంగా, పారదర్శకంగా నిర్వహించాలన్న ఎన్నికల సంఘం మార్గదర్శకాలకు అనుగుణంగానే ఈ నిర్ణయం ప్రభుత్వ వర్గాలు చెబుతున్నాయి.

కలెక్టర్లతో సమావేశాలు

కాగా, త్వరలో తెలంగాణ మున్సిపల్ ఎన్నికలు నోటిఫికేషన్ విడుదల అయ్యే ఛాన్స్ ఉందని తెలుస్తోంది. ఈ మేరకు ప్రస్తుతం రాష్ట్ర ఎలక్షన్ కమిషనర్ (ఎస?సీ) వివిధ జల్లాలో కలెక్టర్లతో సమావేశాలు నిర్వహించి ఎన్నికల సన్నద్ధతపై చర్చిస్తున్నట్లు సమాచారం.

# ఇంటర్మీడియట్ పరీక్షలు నిర్వహించేందుకు పకడ్బందీ ఏర్పాట్లు చేయాలి

**జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్**

**భద్రాద్రి కొత్తగూడెం జనవరి 21**

జిల్లాలో నిర్వహించనున్న ఇంటర్మీడియట్ పబ్లిక్ పరీక్షలను సజావుగా, ప్రశాంత వాతావరణంలో నిర్వహించేందుకు అన్ని శాఖల సమన్వయంతో పకడ్బందీ ఏర్పాట్లు చేపట్టాలి అని జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ అధికారులను ఆదేశించారు . బుధవారం ఐడీఓసీ కార్యాలయంలో అదనపు కలెక్టర్ డి వేణుగోపాల్ తో కలిసి నిర్వహించిన జిల్లా స్థాయి సమీక్ష సమావేశంలో పరీక్షల నిర్వహణపై సంబంధిత అధికారులతో విస్తృతంగా చర్చించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లాలో ఇంగ్లీష్ ఫైనల్ ప్రాక్టికల్ పరీక్షలు జనరల్ మరియు వొకేషనల్ కోర్సుల ఫస్ట్ ఇయర్ విద్యార్థులకు జనవరి 21, 2026న (9,278 మంది), సెకండ్ ఇయర్ విద్యార్థులకు జనవరి 22, 2026న (9,413 మంది) నిర్వహించినట్లు తెలిపారు. అదేవిధంగా, ఎథిక్స్ అండ్ హ్యూమన్ వ్యాల్యూస్ పరీక్షలు జనవరి 23, 2026న, ఎన్విరాన్?మెంటల్ ఎడ్యుకేషన్ పరీక్షలు జనవరి 24, 2026న నిర్వహించనున్నట్లు వెల్లడించారు. ఇందులో భాగంగా, ఇంటర్మీడియట్ జనరల్ మరియు వొకేషనల్ కోర్సుల ప్రాక్టికల్ పరీక్షలు ఫిబ్రవరి 2 నుంచి ఫిబ్రవరి 20, 2026 వరకు ఉదయం 9.00 గంటల నుంచి మధ్యాహ్నం 12.00 గంటల వరకు, అలాగే మధ్యాహ్నం 2.00 గంటల నుంచి సాయంత్రం 5.00 గంటల వరకు రెండు సెషన్లలో నిర్వహించనున్నట్లు తెలిపారు.

ఇంటర్మీడియట్ ఫస్ట్, సెకండ్ ఇయర్ థియరీ పరీక్షలు ఫిబ్రవరి 25 నుంచి మార్చి 18, 2026 వరకు ప్రతిరోజూ ఉదయం 9.00 గంటల నుంచి మధ్యాహ్నం 12.00 గంటల వరకు నిర్వహించనున్నట్లు తెలిపారు.

జిల్లాలో మొత్తం 37 థియరీ పరీక్షా కేంద్రాలు ఏర్పాటు చేయగా, ఫస్ట్ ఇయర్?కు 9,278 మంది, సెకండ్ ఇయర్?కు 9,407 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరుకానున్నారు. పరీక్షల నిర్వహణకు 550 మంది ఇన్విజిలేటర్లు, 37 మంది చీఫ్ సూపరింటెండెంట్లు, 14 మంది అడిషనల్ చీఫ్ సూపరింటెండెంట్లు, ఫ్లయింగ్ స్క్వాడ్?లు, సిట్టింగ్ స్క్వాడ్?లు నియమించనున్నట్లు తెలిపారు. ప్రశ్నాపత్రాలు, జవాబు పత్రాల భద్రతకు పోలీస్ శాఖ సహకారంతో కట్టుదిట్టమైన చర్యలు చెపట్టాలి అని అధికారులను ఆదేశించారు. పరీక్షా కేంద్రాల వద్ద విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా తాగునీరు, విద్యుత్ సరఫరా, ఫర్నిచర్, శుభ్రత, వైద్య సదుపాయాలు తదితర అన్ని మౌలిక వసతులు సమకూర్చాలని సంబంధిత అధికారులను జిల్లా కలెక్టర్ ఆదేశించారు. విద్యార్థులు తమ హాల్ టికెట్లను ముందుగానే సిద్ధం చేసుకుని, నిర్ణీత సమయానికి ముందే పరీక్షా కేంద్రాలకు చేరుకోవాలని తెలిపారు.



అదేవిధంగా, పరీక్షలు నిష్పక్షపాతంగా, ప్రశాంత వాతావరణంలో జరిగేలా విద్యాశాఖ, పోలీస్ శాఖ, రెవెన్యూ తదితర అన్ని శాఖల అధికారులు పరస్పర సమన్వయంతో పనిచేయాలని జిల్లా కలెక్టర్ దిశానిర్దేశం చేశారు. ఈ సమావేశంలో జిల్లా ఇంటర్మీడియట్ విద్యాశాఖ అధికారి వెంకటేశ్వరావు, టేకులపల్లి జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ సులోచన రాణి, ప్రభుత్వ జూనియర్ కళాశాల లెక్చరర్ అరవింద్ బాబు, డిప్యూటీ డిఎంహెచ్వో ప్రసాద్, పోలీస్ శాఖ అధికారులు, విద్యాశాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి ఒక్కరు రోడ్డు భద్రత నియమాలు పాటించాలి

- జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్
- రోడ్డు భద్రతా నియమాలు పాటిస్తేనే ప్రమాదాల నివారణ సాధ్యం.
- మద్యం సేవించి వివాహనాలు నడపరాదు
- మితిమీరిన వేగంతో వాహనాలు నడపరాదు



**నారాయణపేట నియోజకవర్గం జనవరి 21**

రోడ్డు ప్రమాదాలను నివారించి ప్రజల ప్రాణాలను కాపాడాలనే ముఖ్య లక్ష్యంతో రోడ్డు భద్రత మాసోత్సవాలలో భాగంగా కార్యక్రమం నిర్వహించడం జరిగింది అని అందులో భాగంగా జిల్లా పోలీస్ కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాల్లో జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్ ఞూ ప్రెస్ మీట్ నిర్వహించడం జరిగింది.

ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ... రోడ్డు ప్రమాదాలు తగ్గించడానికి ాతీతీఅజవ ాశ్రీఅజవ కార్యక్రమంలో భాగంగా 10 రోజులపాటు విస్తృతంగా వివిధ రకాల అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని అవి గ్రామస్థాయిలో ప్రజలకు, ప్రభుత్వ ఉద్యోగులకు, విద్యార్థులకు వ్యాసరచన పోటీలు క్విజ్ పోటీలు, బ్లాక్ స్పాట్స్ వద్ద రోడ్డు ప్రమాద బాధితులు, వారి కుటుంబాలతో అవగాహన, పట్టణాలలో, కాలనీలలో, చీ+ూం తో పెద్ద మొత్తం లో అవగాహన కల్పించడంజరుగుతుంది అని తెలిపారు. రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రత్యేక సెల్ నెంబర్ ఏర్పాటు చేయడం జరుగుతుందని త్వరలో విడుదల చేస్తామని ఎస్పీ తెలిపారు.

ప్రస్తుతం జరుగుతున్న రోడ్డు ప్రమాదాలకు ప్రధాన కారణాలు మద్యం సేవించి వాహనాలు నడపడం, అతివేగం, హెల్మెట్ మరియు సీటుబెల్ట్ ధరించకపోవడం, ట్రాఫిక్ నియమాలు ఉల్లంఘించడమేనని తెలిపారు. ప్రతి వాహనదారుడు రోడ్డు భద్రత నియమాలను కచ్చితంగా పాటించినప్పుడే ప్రమాదాలను గణనీయంగా తగ్గించవచ్చని స్పష్టం చేశారు.

ప్రత్యేకంగా ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్, నాలుగు చక్రాల వాహనదారులు సీటుబెల్ట్ ధరించాలని, మద్యం సేవించి వాహనం నడిపితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. విద్యార్థులు, యువత రోడ్డు భద్రతపై అవగాహన పెంచుకొని బాధ్యతాయుత పౌరులుగా మెలగాలని సూచించారు.

జిల్లాలో నేషనల్ హైవే 81 కిలోమీటర్లు ఉన్నాయని, స్టేట్ హైవే 38 కిలోమీటర్లు ఉన్నాయని, ఇతర రహదారులు 411 కిలోమీటర్లు ఉన్నాయని అందులో జిల్లా వ్యాప్తంగా 04 బ్లాక్ స్పాట్లను గుర్తించడం జరిగిందని అవి 1)పెద్ద చింతకుంట గ్రామ శివారులో,2) దండు ఎక్స్ రోడ్ వద్ద, 3) నాచారం శివారులో,04) ధన్వాడ మండల శివారులో గుర్తించి అక్కడ ప్రత్యేక బ్యారికేట్స్, సైన్ బోర్డ్స్, స్పీడ్ బ్రేకర్లు తదితర ప్రత్యేక చర్యలు చేపట్టి సంబంధిత అధికారులతో కలిసి రోడ్డు ప్రమాదాలు నివారణకు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. రోడ్డు ప్రమాదాలు 2024 లో 106 మంది చనిపోగా, 2025 లో 99 మంది చనిపోయారు. క్రమంగా రోడ్డు ప్రమాదాలు నివారించడం జరుగుతుందని ఈ సంవత్సరం ఇంకా తగ్గించడం కోసం ప్రజలు ాతీతీఅజవాశ్రీఅజవ కార్యక్రమం ద్వారా మరియు ఏడాది పొడవును ప్రజలకు విస్తృతంగా అవగాహన కార్యక్రమాలు, తనిఖీలు మరింత ముమ్మరం చేస్తామని తెలిపారు. పోలీసులతో పాటు ఇతర ప్రభుత్వ శాఖలు, వాహనదారులు, ప్రజలు సమన్వయంతో పనిచేస్తేనే రోడ్డు ప్రమాదాలను పూర్తిగా నియంత్రించవచ్చని అన్నారు.

ఈ ప్రెస్ మీట్?లో అదనపు ఎస్పీ ఎండి రియాజ్ హుల్ హక్, డీఎస్పీ నల్లపు లింగయ్య, ూదీ ఎస్సై నరేష్ మరియు మీడియా ప్రతినిధులు పాల్గొన్నారు.

# రోడ్డు భద్రతపై ప్రజల్లో చైతన్యం తీసుకురావాలి

**-జాతీయ రహదారి భద్రత మాసోత్సవాలు--2026**
**-రోడ్డు ప్రమాదాల నివారణే లక్ష్యం**
**-డ్రంక్ అండ్ డ్రైవ్ అరైవ్ అండ్ లైవ్' నినాదంతో అవగాహన ర్యాలీ**
**-నాగర్ కర్నూల్ జిల్లా ఎస్పీ డా. సంగ్రామ్ సింగ్, ఎమ్మెల్యే రాజేష్ రెడ్డి, జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్**





**నాగర్ కర్నూల్ జనవరి 21**

జిల్లాలో రోడ్డు ప్రమాదాల నియంత్రణ, ప్రజల్లో రహదారి భద్రతపై అవగాహన పెంపొందించడమే లక్ష్యంగా నిర్వహిస్తున్న జాతీయ రహదారి భద్రతమాసోత్సవాలు--2026ను జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్, ఎమ్మెల్యే రాజేష్ రెడ్డి, జిల్లా ఎస్పీ డా. సంగ్రామ్ సింగ్ పాటిల్ సంయుక్తంగా పోలీస్ హెడ్?క్వార్టర్స్?లో ఘనంగా ప్రారంభించారు.ఈ సందర్భంగా 'డ్రంక్ అండ్ డ్రైవ్ -- అరైవ్ అండ్ లైవ్' అనే నినాదంతో విద్యార్థులు, పోలీస్ సిబ్బంది కలిసి భారీ అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీ పోలీస్ హెడ్?క్వార్టర్స్ నుంచి ప్రారంభమై అంబేద్కర్ చౌరస్తా వరకు కొనసాగింది. ర్యాలీ సందర్భంగా రోడ్డు భద్రతా నినాదాలు చేస్తూ ప్రజలను చైతన్యపరిచారు.జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ మాట్లాడుతూ, దేశంలో ప్రతి గంటకు సగటున 55 రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నాయని సర్వేలు వెల్లడిస్తున్నాయని తెలిపారు. మద్యం సేవించి వాహనాలు నడపడం, సెల్?ఫోన్ మాట్లాడుతూ డ్రైవింగ్ చేయడం, ర్యాష్ డ్రైవింగ్ వంటి నిర్లక్ష్య చర్యల వల్ల ప్రమాదాలు ఎక్కువవుతున్నాయని పేర్కొన్నారు.



# రోడ్డు భద్రతలో ప్రతి ఒక్కరూ భాగస్వాములే

మహబూబ్‌నగర్, జనవరి 21

రోడ్డు భద్రత ప్రతి ఒక్కరి బాధ్యత అని జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి స్పష్టం చేశారు. జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవాల సందర్భంగా మహబూబ్?నగర్ ఆర్టీసీ డిపోలో నిర్వహించిన నెలరోజుల అవగాహన కార్యక్రమాల ముగింపు సభకు ఆయన బుధవారం ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. రోడ్డు ప్రమాదాలను తగ్గించడమే లక్ష్యంగా నిర్వహించిన ఈ మాసోత్సవాలు ఘనంగా ముగిశాయని తెలిపారు. వాహనదారులు ట్రాఫిక్ నిబంధనలను తప్పనిసరిగా పాటించాలని, హెల్మెట్?, సీటుబెల్ట్? వినియోగం, అతివేగం నివారణ, మద్యం సేవించి వాహనాలు నడపకూడదనే అంశాలపై ప్రత్యేకంగా దృష్టి పెట్టాలని సూచించారు. డ్రైవింగ్ సమయంలో మొబైల్ ఫోన్ వినియోగం ప్రమాదాలకు ప్రధాన కారణమవుతుందని హెచ్చరించారు. ఈ నిబంధనలను కచ్చితంగా పాటిస్తే రోడ్డు ప్రమాదాలను గణనీయంగా తగ్గించవచ్చని అన్నారు.

ఈ సందర్భంగా ప్రమాద రహితంగా సేవలందించిన 36 మంది ఆర్టీసీ డ్రైవర్లను జిల్లా కలెక్టర్ సన్మానించారు. అలాగే పిల్లలకు రోడ్డు భద్రత అంశంపై నిర్వహించిన చిత్రలేఖనం పోటీలలో విజేతలకు బహుమతులు అందజేశారు. నెలరోజుల పాటు రవాణా శాఖ, ట్రాఫిక్ పోలీస్?, ఆర్టీసీ అధికారులు కలిసి నిర్వహించిన అవగాహన కార్యక్రమాలు ప్రశంసనీయమని కలెక్టర్ పేర్కొన్నారు. ర్యాలీలు, శిక్షణ కార్యక్రమాలు, ప్రచార కార్యక్రమాల ద్వారా ప్రజల్లో రోడ్డు భద్రతపై మంచి అవగాహన కలిగిందని తెలిపారు. మాసోత్సవాల్లో చురుకుగా పాల్గొని సేవలందించిన వారికి ప్రశంసాపత్రాలు, బహుమతులు అందజేశారు. ఈ ముగింపు కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ రత్నం, జోనల్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ ఖుష్రో షా ఖాన్, ఆర్టీవో రఘు కుమార్, ఆర్టీసీ రీజినల్ మేనేజర్ సంతోష్ కుమార్, రవాణా శాఖ అధికారులు, పోలీస్ సిబ్బంది, డ్రైవర్లు, కండక్టర్లు తదితరులు పాల్గొన్నారు.



## ఎంసిహెచ్ ద్వారా మెరుగైన వైద్య సేవలు అందించాలి

- జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష
- మాత శిశు ఆసుపత్రి ను ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్



పెద్దపల్లి, ప్రతినిధి జనవరి–21 అక్షరం న్యూస్;

ఎంసిహెచ్ ద్వారా మెరుగైన వైద్య సేవలు అందించాలని లిజిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్షలి అన్నారు. బుధవారం పెద్దపల్లి పట్టణంలో ఉన్న మాతా శిశు ఆరోగ్య సంరక్షణ కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్షలి ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఆసుపత్రి లోని హెల్ప్ డెస్క్, స్కానింగ్ రూమ్, చిన్న పిల్లల వార్డు, ఆప్తామాలజిస్ట్ ఓపి వార్డ్, ఫార్మసి, ఆర్థో, జనరల్ వార్డులను, ప్రసూతి ఓపి, పాలాటివ్ కేర్ వార్డ్, డయాగ్నోస్టిక్ హబ్, బ్లడ్ బ్యాంక్ లను కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా లిజిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూలి ఫార్మసీ స్టోర్ లో అవసరమైన అన్ని రకాల మందులు అందుబాటులో పెట్టుకోవాలని కలెక్టర్ తెలిపారు. ల్యాబ్ లో రక్త పరీక్షల నిర్వహణకు ఏమైనా పరికరాలు అవసరం ఉంటే వివరాలు అందించాలని అన్నారు. ఎం.సి. హెచ్ నందు గర్భిణీ మహిళలకు , పిల్లలకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు ఏవైనా పరికరాలు అవసరమైతే ప్రతిపాదనలు అందించాలని కలెక్టర్ సూచించారు. అనంతరం పట్టణంలో నూతనంగా నిర్మిస్తున్న వంద పడకల ఆసుపత్రి పనులను కలెక్టర్ పరిశీలించి సకాలంలో పూర్తి చేయాలని సంబంధిత అధికారులకు సూచించారు. ఈ పర్యటనలో జిల్లా కలెక్టర్ వెంట ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ శ్రీధర్, పి.ఓ.డాక్టర్ వాణిశ్రీ, ఆర?ంఓ డాక్టర్ విజయ్, జనరల్ సర్జన్ డాక్టర్ సాయి ప్రసాద్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి గ్రామం 100 శాతం అక్షరాస్యత సాధించాలి

- 'అమ్మకు అక్షరమాల'పై సర్పంచులకు అవగాహన
- జిల్లా వయోజన విద్యాధికారి ఎ. పురుషోత్తం



మంచిర్యాల జిల్లా /మంచిర్యాల /జనవరి 21/ అక్షరం న్యూస్ –

గ్రామాల్లోని ప్రతి నిరక్షరాస్యుడిని అక్షరాస్యులుగా తీర్చిదిద్ది, ప్రతి గ్రామం 100 శాతం అక్షరాస్యత సాధించేలా సర్పంచులు కృషి చేయాలని జిల్లా వయోజన విద్యాధికారి ఎ. పురుషోత్తం పిలుపునిచ్చారు. మంగళవారం ముల్కల్లలోని ఐజా ఇంజనీరింగ్ కాలేజీలో సర్పంచులకు నిర్వహిస్తున్న శిక్షణ కార్యక్రమంలో ఆయన పాల్గొని, 'ఉల్లాస్ – అమ్మకు అక్షరమాల' కార్యక్రమంపై అవగాహన కల్పించారు.

ఈ సందర్భంగా పురుషోత్తం గారు మాట్లాడుతూ, గ్రామాల్లో ఉన్న నిరక్షరాస్యులైన వయోజనులందరూ చదువు నేర్చుకునేలా సర్పంచులు ప్రత్యేక శ్రద్ధ తీసుకుని వారిని ప్రోత్సహించాలని కోరారు. ముఖ్యంగా 'అమ్మకు అక్షరమాల' కార్యక్రమం అమలును నిరంతరం పర్యవేక్షిస్తూ, దానిని విజయవంతం చేయడంలో స్థానిక ప్రజాప్రతినిధులు కీలక పాత్ర పోషించాలని అన్నారు.

ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేయాలి:

అనంతరం విద్యాశాఖ సెక్టోరియల్ ఆఫీసర్ సత్యనారాయణ మూర్తి మాట్లాడుతూ, గ్రామాల్లోని విద్యార్థులందరినీ ప్రభుత్వ పాఠశాలలకే పంపేలా తల్లిదండ్రులకు అవగాహన కల్పించాలని, తద్వారా ప్రభుత్వ విద్యను బలోపేతం చేయాలని కోరారు. ప్రతి నెలా నిర్వహించే ఉపాధ్యాయ–తల్లిదండ్రుల సమావేశాలకు తల్లిదండ్రులు తప్పనిసరిగా హాజరయ్యేలా చూడాల్సిన బాధ్యత సర్పంచులపై ఉందన్నారు.

ఈ కార్యక్రమంలో జిల్లా పంచాయతీ అధికారి డి. వెంకటేశ్వర్లు, ఎంపీడీవో మోహన్, డిఆర్?పి సుమన్ పాల్గొన్నారు. వీరితో పాటు చెన్నూరు, జైపూర్, భీమారం, హాజీపూర్, మందమర్రి, లక్షెట్టిపేట మండలాల సర్పంచులు, ఇతర అధికారులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## యువతకు ప్రణాళిక బద్ధంగా ఉపాధి అవకాశాలు పెంచాలి

- జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష
- జిల్లా పరిశ్రమల ప్రమోషన్ కమిటీ/జిల్లా స్థాయి మానిటరింగ్ కమిటీ సమావేశం నిర్వహించిన జిల్లా కలెక్టర్



పెద్దపల్లి ప్రతినిధి, జనవరి –21 అక్షరం న్యూస్;

యువతకు ఉపాధి అవకాశాలు పెంపొందించేందుకు ప్రణాళికాబద్ధంగా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. బుధవారం సమీకృత జిల్లా కలెక్టరేట్ లో నిర్వహించిన జిల్లా పరిశ్రమల ప్రమోషన్ కమిటీ/జిల్లా స్థాయి మానిటరింగ్ కమిటీ సమావేశంలో జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష పాల్గొన్నారు. ఈ సందర్భంగా లిజిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ,లి టీజీ ఐపాస్ కింద నూతన పరిశ్రమల ఏర్పాటుకు చేసుకున్న ప్రతి దరఖాస్తును పరిశీలించి నిర్దిష్ట గడువులోగా అనుమతులు జారీ చేయాలని, ప్రతి శాఖ వద్ద ఫైల్ మూమెంట్ ఎక్కడ ఆగడానికి వీలు లేదని, అనుమతుల జారీ అధికారులు నిబంధనలు పాటిస్తూ టైం బౌండ్ విధానంలో పని చేయాలని అన్నారు. లీడ్ బ్యాంక్ మేనేజర్, పరిశ్రమ శాఖ అధికారులు, టాస్క్ అధికారులు సమన్వయంతో పని చేస్తూ పరిశ్రమలకు అవసరమైన నైపుణ్యాలను తెలుసుకొని మన విద్యార్థులకు ఆ నైపుణ్యం ఉండేలా శిక్షణ కార్యక్రమాల అమలుకు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా పరిశ్రమల అధికారి కీర్తి కాంత్, లీడ్ బ్యాంకు మేనేజర్ వెంకటేష్, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## దళిత వ్యతిరేక శక్తులపై ఉక్కుపాదం మోపాలి

- చెగువీర యూత్ ఆగడాలపై పోలీసులకు ఫిర్యాదు
- నిందితులపై కఠిన చర్యలకు బొంకూరి కైలాసం డిమాండ్



పెద్దపల్లి టౌన్ జనవరి 21అక్షరం న్యూస్

పట్టణంలోని 24, 25వ వార్డుల పరిధిలో నిర్మించనున్న డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ కమ్యూనిటీ భవన శిలాఫలకాన్ని గుర్తు తెలియని వ్యక్తులు ధ్వంసం చేయడం తీవ్ర కలకలం రేపుతోంది. ఈ ఘటన వెనుక చెగువీర యూత్ అనే గుంపు ప్రమేయం ఉందని అంబేద్కర్ కమ్యూనిటీ భవనం అధ్యక్షులు బొంకూరి కైలాసం ఆరోపించారు. ప్రభుత్వం కేటాయించిన ఎస్సీ కమ్యూనిటీ స్థలంలో, 2020లో అప్పటి ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి 19.50 లక్షల రూపాయల నిధులు మంజూరు చేయగా, 2022 డిసెంబర్ 19న అధికారికంగా భూమి పూజ నిర్వహించి శిలాఫలకాన్ని ఏర్పాటు చేసినట్లు కైలాసం పేర్కొన్నారు. అయితే ఎన్నికల కోడ్ కారణంగా భవన నిర్మాణం తాత్కాలికంగా నిలిచిపోయింది. ఈ క్రమంలోనే చెగువీర యూత్ పేరుతో కొంతమంది యువకులు అక్కడ అనుమతి లేకుండా కార్యక్రమాలు నిర్వహిస్తూ ప్రజల నుంచి డబ్బులు వసూలు చేయడం ప్రారంభించారని, దీనిని ప్రశ్నించినందుకు కక్ష గట్టి అంబేద్కర్ ఫ్లెక్సీలను తొలగించి, చివరకు శిలాఫలకాన్ని పగలగొట్టారని కైలాసం ఆవేదన వ్యక్తం చేశారు. గత ఏడాది ఫిబ్రవరిలో పోలీసులకు ఫిర్యాదు చేసినప్పటికీ, తాజాగా జనవరి 26 వేడుకలను అడ్డం పెట్టుకుని ఉద్దేశపూర్వకంగా ఈ దాడికి పాల్పడ్డారని ఆయన పేర్కొన్నారు. ఈ ఘటనకు బాధ్యులుగా చంద్రగిరి ఉదయ్, ఆరేపల్లి మానస్, ఆరేపల్లి మనోజ్, ఆరేపల్లి మల్లి అనే వారిని పేర్కొంటూ పోలీసులకు ఫిర్యాదు చేసినట్లు కైలాసం వెల్లడించారు. నిందితులపై నాన్?బైలబుల్ కేసులు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకోవాలని, దళితుల అభివృద్ధి కోసం కేటాయించిన స్థలంలో అక్రమాలను సహించబోమని ఆయన హెచ్చరించారు

## మార్కండేయుని ఆశీస్సులు అందరిపై ఉండాలి

- బీసీ జేఏసీ జిల్లా చైర్మెన్? దాసరి ఉష
- జిల్లాకేంద్రంలో ఘనంగా మార్కండేయస్వామి జయంతి వేడుకలు



పెద్దపల్లి ప్రతినిధి జనవరి 21 అక్షరం న్యూస్;

భక్త మార్కండేయుని ఆశీస్సులు అందరి పై ఉండాలని ఆ దేవుని కోరుకోవడం జరిగిందని బీసీ జేఏసీ జిల్లా చైర్మెన్? దాసరి ఉష అన్నారు. బుధవారం మార్కండేయ జయంతిని పురస్కరించుకొని పెద్దపల్లి పట్టణ పద్మశాలీ సంఘం అధ్యక్షులు బత్తుల రమేష్ ఆధ్వర్యంలో పద్మశాలి భవన్?లో హోమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా దాసరి ఉష హాజరై పూజకార్యక్రమాల్లో పాల్గొన్నారు. అనంతరం బీసీ జేఏసీ చైర్? పర్సన్? మాట్లాడుతూ మార్కండేయ జయంతి అనేది కేవలం ఒక మహర్షి జన్మదినం మాత్రమే కాదు, అది భక్తి, త్యాగం, ధైర్యం, మృత్యువు పై విజయంను ప్రతిబింబించే మహోత్తర ఆధ్యాత్మిక ఘట్టమన్నారు. మార్కండేయుడు పుట్టుకతోనే తక్కువ ఆయుష్షు కలవాడని తెలిసినా జీవితం పట్ల భయం చూపలేదు. బాల్యం నుంచే పరమేశ్వరునిపై భక్తి భావంతో తపస్సు చేసి చిరంజీవిగా నిలిచేలా మరణాన్ని జయించి చిరంజీవుడిగా నిలిచేలా మన్నలు పొందాడన్నారు. నేటి యువత మార్కండేయ మహర్షి జీవితం నుంచి ఆత్మవిశ్వాసం, ధర్మనిష్ట, భగవంతునిపై నమ్మకం వంటి విలువలను అలవర్చుకోవాలని ఆమె తెలియజేశారు. ఈ జయంతి పండుగ మాత్రమే కాదని మానవ జీవనానికి దిశానిర్దేశం చేసే ఆధ్యాత్మిక సందేశం అని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కొండి సతీష్,ఆడెపు సుధాకర్, లక్ష్మీ, ధనుంజయ్, శ్రీనివాస్, అరుణ, పట్టణ పద్మశాలీలు, యువత పాల్గొని విజయవంతం చేశారు.

## లద్నాపూర్ ఆర్ అండ్ ఆర్ సైట్ సమస్యలపై కలెక్టర్ దృష్టి

- ఎస్టిమేషన్ లు తయారు చేయాలని ఆదేశాలు
- సర్పంచులతో సమావేశం



రామగిరి (పెద్దపల్లి జిల్లా) జనవరి 21 అక్షరం న్యూస్:

రామగిరి మండలం రత్నాపూర్ గ్రామ పంచాయితీ పరిధిలోని లద్నాపూర్ పాత ఆర్ అండ్ ఆర్( లక్ష్మీ నగర్ ప్లాట్స్) ప్లాట్లలో సమస్యలపై బుధవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష సమీక్ష నిర్వహించారు. సర్పంచ్ లు పల్లె ప్రతిమపివీరావు(రత్నాపూర్), వనం రాంచందర్ రావు(లద్నాపూర్), పెయ్యల సంధ్య–సురేష్(అక్కేపల్లి) సర్పంచ్ లతో పాటు అన్ని శాఖల అధికారులతో పెద్దపల్లి జిల్లా కలెక్టర్ కార్యాలయంలో సమావేశం నిర్వహించారు. ముఖ్యంగా ఈ ప్లాట్లలో సమస్యలపై సర్పంచ్ లు విన్నవించారు. రోడ్లు, డ్రైనేజీ లు లేవని, విద్యుత్ సమస్యలు, త్రాగునీటి సమస్యలు తీవ్రంగా ఉందని సర్పంచులు తెలియచేసారు. దీంతో కలెక్టర్ కోయ శ్రీహర్ష ఎస్టిమేషన్స్ తయారు చేయాలనీ పంచాయతీరాజ్, విద్యుత్, ఆర్ డబ్ల్యూఎస్ అధికారులను ఆదేశించారు. అక్కేపల్లి ఆర్ అండ్ ఆర్ సమస్యలపై విన్నవించగా గురువారం ఫీల్డ్ విజిట్ కి వస్తానని హామీ ఇచ్చారు. ఈ సమావేశంలో మంథని ఆర్డీఓ కాసబోయిన సురేష్, ఆర్జీ–3 జీఎం సుంకర మధుసూదన్, తహసీల్దార్ పర్నంది సుమన్, ఎంపిడిఓ బద్రి శైలజరాణి, ఆర్ డబ్ల్యూఎస్ ఈఈ శ్రీనివాస్, డిఈ దాసరి రాజ్ కుమార్, ఏఈ మర్రి శృతి, ఎంపివో ఇట్టబోయిన మౌనిక, పిఆర్ ఈఈ శంకరయ్య, డిఈ అప్పల నాయుడు, ఏఈ వరలక్ష్మి, విద్యుత్ డిఈ వెగ్గలం ప్రభాకర్, ఏడీఈ వంగల వెంకట నారాయణ, ఏఈ కోరండ్ల మహేందర్ రెడ్డి, ఎస్టేట్ ఆఫీసర్ కనవేన ఐలయ్య, జూనియర్ ఎస్టేట్ ఆఫీసర్ చందుపట్ల మణిదీప్ రెడ్డి, సెక్రటరీలు గంగుల సంతోష్, సతీష్, తదితరులు పాల్గొన్నారు.

## లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఉచిత మెడికల్ క్యాంపు



జఫర్ గడ్,డిసెంబర్ 21, అక్షరం న్యూస్:

లయన్స్ క్లబ్ ఇంటర్నేషనల్ జఫర్గడ్ ఆధ్వర్యంలో బుధవారం మెడికల్ క్యాంప్ ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమం స్టేషన్ ఘన్పూర్ లయన్స్ క్లబ్ ఎంజెఎఫ్ మధుసూదన్ మనమడి అచంత్య అచంత్య పుట్టినరోజు సందర్భంగా మరియు లయన్స్ క్లబ్ ట్రెజరర్ కోతి అశోక్ బిడ్డ తేజస్వి కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమం జఫర్గడ్ సర్పంచ్ కుల మోహన్ రావు ఆధ్వర్యంలో చేయనైనది. ఇట్టి కార్యక్రమంలో లయన్స్ క్లబ్ జఫర్గడ్ ప్రెసిడెంట్ పూర్ణచందర్ మాట్లాడుతూ కంటి పరీక్షలు,డయాబెటిక్ పరీక్షలు జనరల్ చెకప్ లు చేస్తూ గ్రామ ప్రజలకు మందుల పంపిణీ కార్యక్రమం చేయడానికి ప్రజలు ఆరోగ్యమే మహాభాగ్యంగా జీవించాలని వారు కొనియాడారు. కంటి చూపు పరీక్షలు హన్మకొండ శరత్ హాస్పిటల్ వారు నిర్వహించగా డయాబెటిస్ పరీక్షలు డాక్టర్ కరుణాకర్ రెడ్డి లైన్స్ క్లబ్ గైడింగ్ లైన్ చేపట్టారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ జఫర్గడ్ సెక్రెటరీ యుగంధర్ లయన్స్ క్లబ్ సభ్యులు శ్రావణ్ కుమార్ శివప్రసాద్ వెంకటేశ్వర్లు,రోడ్డ రాజు,మాద శ్రీధర్, గురురాజు,సోమేశ్వర్, వినయ్,రాజు,సంతోష్ , గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## సీఎం సహాయ నిధి చెక్కు అందజేత



మహబూబాబాద్ జిల్లా/ గంగారం/ జనవరి 21(అక్షరం న్యూస్)

గంగారం మండలం లోని రాష్ట్ర మంత్రి వర్యులు డాక్టర్ ధనసరి అనసూయ సీతక్క గారి ఆదేశాల మేరకు అలాగే ములుగు జిల్లా అధ్యక్షులు పైడకుల అశోక్ అన్నగారి ఆదేశాల మేరకు మరియు గంగారం మండలం అధ్యక్షులు జాడి వెంకటేశ్వర్లు ఆదేశాల మేరకు గంగారం మండలం కోడిశలమిట్ట గ్రామానికి చెందిన గుంట శ్రీకాంత్ కు సిఎం రిలీఫ్ ఫండ్ 26000 చెక్కును అందించడం జరిగింది

ఈ కార్యక్రమం లో గ్రామ సర్పంచు బచ్చల.లక్ష్మణ్ రావు ఉపసర్పంచ్ గుంట వసంత రావు గంగారం మండల యూత్ ప్రధాన కార్యదర్శి పులసం సురేష్. గంగారం మండల బ్లాక్ సభ్యులు ఈసాల సారయ్య గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు

## సిబిఐ దర్యాప్తు చేయాలి టీబీజీకేస్ అధ్యక్షులు

# మిరియాల రాజిరెడ్డి మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్ డిమాండ్




జ్యోతి నగర్ ఎన్టిపిసి జనవరి 21 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్


సింగరేణి టెండర్లలో జరిగిన దోపిడీ పై సీబీఐ దర్యాప్తు చేయాలని తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షులు మిర్యాల రాజిరెడ్డి డిమాండ్ చేశారు.

తెలంగాణ ప్రజలకు ఉపాధినిస్తూ, రాష్ట్ర అభివృద్ధికి వెన్నుముకగా నిలిచిన సింగరేణి సంస్థను రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఏ టీ ఎంగా మార్చివేసిందని అన్నారు.

సాక్షాత్తు సీఎం, డిప్యూటీ సీఎం, మరో మంత్రి అనుయాయులకు నైనీ బ్లాకును కట్టబెట్టేందుకు చేసిన కుట్రలు బహిర్గతం అయ్యాయని, ఇందుకు

డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్క పెట్టిన మీడియా సమావేశమే దానికి సాక్ష్యమని వెల్లడించారు.సైట్ విజిటింగ్ సర్టిఫికెట్ అనే కొత్త విధానానికి తెరలేపిఒరిస్సా లోని నైనీ బ్లాక్ గనులను సింగరేణినీ దోచుకునే కుట్రలకు పాల్పడుతున్నారని ఆరోపించారు.గతంలో డీజిల్ సింగరేణి బల్క్ గా సప్లై చేసేది,.ఇప్పుడు కాంట్రాక్టర్లకే కేటాయించడంతో మరింత దోపిడీ చేస్తున్నారు.గతంలో మైనస్ 20 టెండర్ కోట్ చేస్తే,కాంగ్రెస్ పెద్దలు ప్లస్ 10 కి పెంచి మరింత దోపిడి చేస్తున్నారనికేంద్ర బొగ్గు గనుల శాఖ మంత్రి కిషన్ రెడ్డి ఇప్పుడు వరకు టెండర్ల దోపిడి పై ఎందుకు స్పందించడం లేదు అన్నారు.కాంగ్రెస్ వచ్చిన రెండేండ్లలో సింగరేణి సంస్థను మొత్తంగా దోపిడి చేస్తున్నారు.కేసీఆర్ హయంలో సింగరేణి సంరక్షించబడిందని వెల్లడించారు.దోపిడితో సంబంధం ఉన్న ప్రతి అధికారిని, కాంగ్రెస్ పెద్దలను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు.ఈ సమావేశంలో టీబీజీకేఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ మాదాసి రామమూర్తి రాష్ట్ర ఉపాధ్యక్షుడు నూనె కొమురయ్య, అధికార ప్రతినిధి పర్లపల్లి రవి, ఉపాధ్యక్షులు వడ్డేపల్లి శంకర్ నడిపల్లి అభిషేక్ రావు కోశాధికారి చెలుపూరి సతీష్ పలాడి శ్రీనివాసరావు మోదం పల్లి రాజేశం వాసర్ల జోసెఫ్ టిఆర?స్ నాయకులు కవితా సరోజన తోట వేణు చిరంజీవి నూతి తిరుపతి తోకల రమేష్ జనగాం మల్లేష్ ఉప్పులేటి తిరుపతి మీస రాజు మురళీకృష్ణ రాజు ఆరిఫ్ కొప్పుల శ్రీనివాస్ రవీందర్ కరట రాములు దేవేందర్ మల్లారెడ్డి వేణు ప్రసాద్ కుమార్ సుకుమార్ శ్రీకాంత్ ప్రసాద్ ఎండి మజార్ మధు సందీప్ వేణు సుకుమార్ తదితరులు పాల్గొన్నారు.





## ధర్మపురి లక్ష్మీనరసింహస్వామిని సందర్శించుకున్న మంత్రుల బృందంతో ఎమ్మెల్యే



జ్యోతి నగర్ ఎన్టిపిసి జనవరి 21 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్

రామగుండం నియోజకవర్గం శాసనసభ్యులు ఎం.ఎస్. రాజ్ ఠాకూర్ ధర్మపురి నియోజకవర్గంలో శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి ఆలయంలో లితెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి వర్యులు మల్లు భట్టి విక్రమార్క , మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు , అడ్లూరి లక్ష్మణ్ కుమార్ తో కలిసిలి ప్రత్యేక పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో పలువురు ఎమ్మెల్యేలు, కార్పొరేషన్ ఛైర్మన్?లు, కాంగ్రెస్ పార్టీ నాయకులు మరియు ముఖ్య కార్యకర్తలు పాల్గొన్నారు.

## మార్కండేయుని ధర్మనిష్ట యువతకు స్ఫూర్తిదాయకం

- బీసీ జేఏసీ చైర్ పర్సన్దాసరి ఉష
- ఘనంగా మార్కండేయ జయంతి వేడుకలు



పెద్దపల్లి టౌన్ జనవరి 21అక్షరం న్యూస్

మృత్యువును జయించిన చిరంజీవి, భక్త మార్కండేయ మహర్షి ఆశీస్సులు సమాజంపై ఎల్లప్పుడూ ఉండాలని బీసీ జేఏసీ చైర్? పర్సన్? దాసరి ఉష ఆకాంక్షించారు. బుధవారం జిల్లా కేంద్రంలోని పద్మశాలీ భవనంలో మార్కండేయ జయంతి వేడుకలను పద్మశాలీ సంఘం పట్టణ అధ్యక్షులు బత్తుల రమేష్ ఆధ్వర్యంలో అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈ వేడుకల్లో భాగంగా పద్మశాలీ భవనంలో ప్రత్యేక హోమం, పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ముఖ్య అతిథిగా హాజరైన దాసరి ఉష స్వామివారిని దర్శించుకుని పూజల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మార్కండేయ జయంతి ఆధ్యాత్మికంగా ఎంతో ప్రాముఖ్యత కలిగిన రోజని కొనియాడారు. స్వల్ప ఆయుష్షు అని తెలిసినా భయపడకుండా, అచంచలమైన శివభక్తితో మార్కండేయుడు మృత్యువును సైతం గెలిచి చిరంజీవిగా నిలిచారని గుర్తుచేశారు. నేటి యువత మార్కండేయ మహర్షి జీవితం నుండి ఆత్మవిశ్వాసాన్ని, ధర్మనిష్టను స్ఫూర్తిగా తీసుకోవాలని పిలుపునిచ్చారు. ఈ పండుగ కేవలం ఒక వేడుక మాత్రమే కాదని, మానవ జీవనానికి సరైన మార్గాన్ని చూపే అద్భుత ఆధ్యాత్మిక సందేశమని ఆమె పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పద్మశాలీ సంఘం నేతలు,ప్రతినిధులు కొండి సతీష్, ఆడెపు సుధాకర్, లక్ష్మీ,ధనుంజయ్, శ్రీనివాస్, అరుణతో పాటు పట్టణ పద్మశాలీలు, యువత పెద్ద సంఖ్యలో పాల్గొని వేడుకలను విజయవంతం చేశారు


## మున్సిపాలిటీ ఎన్నికలలో సిపిఐ పోటీకి సిద్ధం యర్రా బాబు



ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ వైరా. జనవరి 21( అక్షరం న్యూస్)

రాబోయే మున్సిపల్ ఎన్నికల్లో వైరా మున్సిపాలిటీలో బలమున్న వార్డులలో సిపిఐ పోటీ చేస్తుందని సిపిఐ వైరా నియోజకవర్గ ఇన్చార్జి యార్రబాబు అన్నారు బుధవారం స్థానిక సిపిఐ కార్యాలయంలో మాచర్ల నాగభూషణం అధ్యక్షతన జరిగిన మున్సిపాలిటీ కార్యవర్గ కౌన్సిల్ సమావేశంలో పాల్గొని మాట్లాడుతూ మున్సిపాలిటీ ఎన్నికలలో కలిసివచ్చే రాజకీయ పార్టీలతో కలిసి ఎన్నికలలో పోటీ చేసి సత్తా చాటాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు బలమున్న వార్డులలో ఎన్నికల పొత్తులు కుదరని పక్షంలో ఒంటరిగానైనా పోటీ చేయటానికి సిద్ధంగా ఉండాలని సమావేశంలో పాల్గొన్న పలువురు కార్యకర్తలు అభిప్రాయపడ్డారు ఇప్పటినుండి ఆయా వార్డులలో వార్డు సమావేశాలు నిర్వహించుకొని స్థానిక రిజర్వేషన్ల ప్రకారం పోటీకి అభ్యర్థులను నిర్ణయించుకొని ఎన్నికలకు సమాయత్తం కావాలని నిర్ణయించారు ఈ సమావేశంలో సిపిఐ వైరా మండల కార్యదర్శి యామాల గోపాలరావు పాల్గొని మాట్లాడుతూ వైరా పట్టణంలో మున్సిపాలిటీ కార్మికులు ఆటో కార్మికులు ఇతర పేద వర్గాల కోసం కమ్యూనిస్టు పార్టీ ఆధ్వర్యంలో వాళ్ల సమస్యల పరిష్కారం కోసం కృషి చేయడం జరిగిందని భవిష్యత్తులో కూడా కమ్యూనిస్టు పార్టీ ఎప్పుడూ కూడా ప్రజా సమస్యల పరిష్కారం కోసం క్షేత్రస్థాయిలో అందుబాటులో ఉంటుందని తెలిపారు మున్సిపాలిటీలో సిపిఐ తరపున పోటీ చేసే అభ్యర్థులను ఆదరించి గెలిపించాలని విజ్ఞప్తి చేశారు ఈ సమావేశంలో వైరా పట్టణ కార్యదర్శి మిట్టపల్లి రాఘవరావు సహాయ కార్యదర్శి మూటకొండ దుద్దుపూడి వార్డు కార్యదర్శి అమర్లపూడి అనిల్ ఏఐటియుసి కార్యదర్శి గారపాటి అశోక్ రైతు సంఘం కార్యదర్శి కొండ రామకృష్ణపల్లిపాడు వార్డు కార్యదర్శి పరిటాల వీరయ్య అమర్లపూడి అఖిల్ గుజర్లపూడి రామయ్య తంబళ్ల భాస్కర్ తెల్లబోయిన వెంకటేశ్వర్లు ఎస్కే షరీఫ్ గురుమూర్తి మోరు శ్రీనివాసరావు రాయి రవి చింతపల్లి గోపాలరావుతదితరులు పాల్గొన్నారు.

## చిన్నారులను ఆశీర్వదించిన ..జిల్లా కాంగ్రెస్ పార్టీ యువజన నాయకులు అడపా అనిల్





ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ జనవరి 21/ తల్లాడ (అక్షరం న్యూస్)

తల్లాడ మండల నూతనకల్ గ్రామం చెందిన పోలజు సురేష్ ప్రియరాణి దంపతుల కుమార్తెలు ఓనిలా అలంకరణ వేడుకకు ఖమ్మం జిల్లా యువ నాయకుడు అడపా అనిల్ చౌదరి హాజరై చిన్నారులను ఆశీర్వదించారు. ఈ గ్రామస్తులు కార్యకర్తలు అధిక సంఖ్యలో అనంతరం అక్షింతలు వేసి ఆశీర్వదించారుగిఫ్ట్ అందించి ఈ వేడుకలో పాల్గొన్నారు.

## మున్సిపల్ ఫిరాయింపులపై కఠిన చట్టం తేవాలి..!

- నామినేషన్ దశలోనే హామీ పత్రం తప్పనిసరి చేయాలి
- తెలంగాణ మహిళా మిత్ర వ్యవస్థాపకురాలు గోలివాడ చంద్రకళ



జ్యోతి నగర్ ఎన్టిపిసి జనవరి 21 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్

మున్సిపల్ ఎన్నికల్లో ఒక పార్టీ తరఫున గెలిచి, తర్వాత మరో పార్టీలోకి ఫిరాయించే సంస్కృతికి అడ్డుకట్ట వేయాలని ఎన్టీపీసీ అన్నపూర్ణ కాలనీలోని తెలంగాణ మహిళా మిత్ర వ్యవస్థాపకురాలు గోలివాడ చంద్రకళ డిమాండ్ చేశారు. ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేసే ఈ తరహా ఫిరాయింపుల వల్ల ప్రజల తీర్పుకు విలువ లేకుండా పోతోందని గోలివాడ చంద్రకళ ఆవేదన వ్యక్తం చేశారు. ఈ నేపథ్యంలో ప్రభుత్వం ప్రత్యేక చట్టాన్ని తీసుకురావాలని వారు కోరారు. ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థులు నామినేషన్లు దాఖలు చేసే దశలోనే, తాము గెలిచిన తర్వాత ఫిరాయింపులకు పాల్పడితే చట్టపరమైన చర్యలు తీసుకోవచ్చని అంగీకరిస్తూ హామీ పత్రం సమర్పించేలా నిబంధనలు రూపొందించాలని సూచించారు. ముఖ్యంగా మున్సిపల్ ఎన్నికల్లో ఫిరాయింపులు అధికంగా జరుగుతున్నాయని, దీనివల్ల ఓటర్ల నమ్మకానికి భంగం కలుగుతోందని పేర్కొన్నారు. ప్రజలు ఏ పార్టీపై విశ్వాసం ఉంచి ఓటు వేస్తారో, అదే పార్టీకి ప్రతినిధిగా అభ్యర్థి కొనసాగాల్సిన బాధ్యత ఉందన్నారు. ఫిరాయింపులకు పాల్పడిన ప్రజాప్రతినిధులను అనర్హులుగా ప్రకటించేలా, వారి పదవులను రద్దు చేసే విధంగా స్పష్టమైన చట్టపరమైన నిబంధనలు రూపొందించాలని గోలివాడ చంద్రకళ కోరారు. దీనివల్ల మున్సిపల్ పాలనలో స్థిరత్వం పెరుగుతుందని, ప్రజాస్వామ్య విలువలు బలోపేతం అవుతాయని సంస్థ అభిప్రాయపడ్డారు.

## ఎన్ టి పి సి కెహెల్ గాన్ లో బి ఎం ఎస్ మరో విజయం



జ్యోతి నగర్ ఎన్టిపిసి జనవరి 21 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్

ఎన్టిపిసి లో కార్మికుల గుర్తింపు యూనియన్ ఎన్నికల్లో బిఎంఎస్ మరో విజయం సాధించింది. వరుసగా 5 ఎన్నికల్లో గెలుస్తూ వచ్చిన బిఎంఎస్ బీహార్ రాష్ట్రంలోని కేహల్గాన్ థర్మల్ యూనిట్లో మంగళవారం జరిగిన ఎన్నికల్లో విజయకేతనం ఎగురవేసింది. మొత్తం 327 మంది ఉద్యోగులు ఓట్లు వేయగా బిఎంఎస్ కు 108, ఐఎన్టీయూసీకి 99 ఏఐటియుసి కి 60 ఐఎఫ్టియుకు 60 ఓట్లు లభించాయి. కేల్గాన్ లో విజయం సమాచారంతో రామగుండం ఎన్టిపిసి లో గుర్తింపు యూనియన్ బి ఎం ఎస్ నేతలు టపాకాయలు పేల్చి సంబరాలు జరుపుకున్నారు. సీట్లు పంపిణీ చేసుకున్నారు టౌన్షిప్ లోని షాపింగ్ వద్ద ఈ కార్యక్రమం జరిగింది ఈ కార్యక్రమంలో గుర్తింపు యూనియన్ ఎన్ టి పి సి కార్మిక సంఘం వర్కింగ్ ప్రెసిడెంట్ భాస్కర్ రెడ్డి ప్రధాన కార్యదర్శి ఎన్ సాగర రాజు నాయకులు బాలయ్య చల్ల సత్యనారాయణ రెడ్డి పోగుల స్వామి మహేష్ రంజిత్ బి అంజయ్య తదితరులు పాల్గొన్నారు

## ఎన్ టి పి స కేంద్రీయ విద్యాలయంలో..అరైవ్ అలైవ్ - - 2026" కార్యక్రమంలో రోడ్డు భద్రతపై అవగాహన



జ్యోతి నగర్ ఎన్టిపిసి జనవరి 21 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్

"అరైవ్ అలైవ్ -- 2026" కార్యక్రమంలో భాగంగా, ఈరోజు పీటీఎస్ ఎన్?టీపీసీ కేంద్రీయ విద్యాలయంలోని ఇంటర్మీడియట్ విద్యార్థులకు బుధవారం రోడ్డు భద్రతపై సోషల్ మీడియా మాధ్యమాల ద్వారా అవగాహన కల్పించారు.యువతలో రోజురోజుకూ పెరుగుతున్న రోడ్డు ప్రమాదాలను అరికట్టాలనే లక్ష్యంతో, ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించడం, కార్లు నడిపే వారు సీటుబెల్ట్ వినియోగించడం, మద్యం సేవించి వాహనం నడపరాదని, అలాగే డ్రైవింగ్ సమయంలో మొబైల్ ఫోన్ వినియోగం ఎంత ప్రమాదకరమో విద్యార్థులకు స్పష్టంగా వివరించారు.యువత బాధ్యతాయుతంగా వాహనాలు నడిపితే అనేక విలువైన ప్రాణాలను కాపాడవచ్చని ఎన్?టీపీసీ పోలీసులు తెలిపారు. రోడ్డు భద్రత విషయంలో ప్రతి ఒక్కరూ చట్టాలను పాటించడంతో పాటు, స్వీయ నియంత్రణ పాటించాల్సిన అవసరం ఉందని సూచించారు.రోడ్డు ప్రమాదాల నివారణలో ఫేస్?బుక్, ఇన్?స్టాగ్రామ్, వాట్సాప్, యూట్యూబ్ వంటి సోషల్ మీడియా వేదికలు కీలక పాత్ర పోషిస్తున్నాయని, రోడ్డు భద్రతకు సంబంధించిన సందేశాలను ఈ మాధ్యమాల ద్వారా విస్తృతంగా ప్రజల్లోకి తీసుకెళ్లవచ్చని వారు పేర్కొన్నారు.ఈ అవగాహన కార్యక్రమం ద్వారా విద్యార్థుల్లో రోడ్డు భద్రతపై చైతన్యం పెరిగి, సమాజంలో సురక్షిత రవాణాకు దోహదపడుతుందని నిర్వాహకులు ఆశాభావం వ్యక్తం చేశారు.

# ఐద్వా 14వ జాతీయ మహాసభలను జయప్రదం చేయండి..

- ఐద్వా వైరా డివిజన్ కార్యదర్శి గుడిమెట్ల రజిత,
- వైరా మండల అధ్యక్షురాలు బాణాల వెంకట్రావమ్మ పిలుపు..

ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ జనవరి 21/ వైరా (అక్షరం న్యూస్)



హైదరాబాద్ లో ఈనెల 25 నుండి 28వ తేదీ వరకు జరుగుతున్న అఖిలభారత ప్రజాతంత్ర మహిళా సంఘం (ఐద్వా ) 14వ జాతీయ మహాసభలను జయప్రదం చేయాలని ఐద్వా వైరా డివిజన్ కార్యదర్శి గుడిమెట్ల రజిత, ఐద్వా వైరా మండల అధ్యక్షురాలు బాణాల వెంకట్రావమ్మ పిలుపు నిచ్చారు. హైదరాబాద్లో జరుగు ఐద్వా 14వ జాతీయ మహాసభలను జయప్రదం చేయాలని కోరుతూ వైరా మండలంలోని పలు గ్రామాలను పర్యటిస్తూ ఐద్వా మహిళా సంఘం జెండాను ఆవిష్కరణ చేయడం జరిగింది. గన్నవరం గ్రామంలో డివిజన్ కార్యదర్శి గుడిమెట్ల రజిత ఐద్వా జెండాను ఎగురవేశారు. దాచాపురం గ్రామంలో మండల అధ్యక్షురాలు బాణాల వెంకటరావమ్మ ఐద్వా జెండాను ఎగురవేశారు. ఈ సందర్భంగా గుడిమెట్ల రజిత, బాణాల వెంకట్రావమ్మ మాట్లాడుతూ ఈనెల 25న హైదరాబాదులో జరిగే బహిరంగ సభకు ప్రతి గ్రామం నుండి పెద్ద ఎత్తున మహిళలు కదలిరావాలని వారు కోరారు. మహిళల హక్కుల కోసం, మహిళల సమస్యల పరిష్కారం కొరకు ఐద్వా ఆధ్వర్యంలో ఉద్యమాలు, సమరశీల పోరాటాలు చేయడం జరిగింది అన్నారు. ఐద్వా మహిళా సంఘం పోరాటాలు ఫలితంగానే కొన్ని హక్కులు సాధించామని, సమస్యలు పరిష్కారం జరిగాయని వారన్నారు. నిత్యం మహిళలపై జరుగుతున్న దాడులు లైంగిక వేధింపులు, అరికట్టడంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విఫలమయ్యాయని వారు విమర్శించారు. హైదరాబాదులో జరిగే జాతీయ మహాసభల్లో మహిళల హక్కులు, సమస్యలపై చర్చించి విధివిధానాలను రూపొందించుకొని భవిష్యత్ కార్యక్రమాలను రూపొందించుకోవడం జరుగుతుందని అన్నారు. మహిళా సమస్యలపై ఐద్వా ఆధ్వర్యంలో జరిగే పోరాటాలులో పాల్గొని మద్దతు ఇవ్వాలని మహిళలను ప్రజాతంత్ర వాదులను వారు కోరారు. ఈ కార్యక్రమంలో ఐద్వా గన్నవరం, దాసాపురం కార్యదర్శిలు కారుమంచి నాగమణి, మాగంటి సుందరమ్మ, కారుమంచి అరుణ, కారుమంచి నాగరాణి, సులోచన, మాగంటి భాగ్యమ్మ, అలివేలు, వసంత, తదితరులు పాల్గొన్నారు.



# పురపాలక ఎన్నికల నిర్వహణకు సంసిద్ధంగా ఉండాలి....





- రాష్ట్ర ఎన్నికల సంఘం కమీషనర్ రాణి కుముదిని
- మున్సిపల్ ఎన్నికల సన్నద్ధత పై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించిన ఎన్నికల సంఘం కమీషనర్..

ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ జనవరి 21 (అక్షరం న్యూస్)

పురపాలక ఎన్నికల నిర్వహణకు జిల్లాలో అవసరమైన ఏర్పాట్లు చేసి సంసిద్ధంగా ఉండాలని రాష్ట్ర ఎన్నికల సంఘం కమీషనర్ ఐ. రాణి కుముదిని అన్నారు.మున్సిపల్ ఎన్నికల సన్నద్ధత పై రాష్ట్ర ఎన్నికల సంఘం కమీషనర్, జిల్లా కలెక్టర్ లతో బుధవారం వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుండి జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డా. పి. శ్రీజ తో కలిసి పాల్గొన్నారు.ఈ సందర్భంగా లిరాష్ట్ర ఎన్నికల సంఘం కమీషనర్ రాణి కుముదిని మాట్లాడుతూలి మున్సిపల్ ఎన్నికల షెడ్యూల్ త్వరలో కమిషన్ విడుదల చేస్తుందని, షెడ్యూల్ రాగానే ఎన్నికల ప్రవర్తన నియమావళి అమలు, పులపాలక ఎన్నికల నోటిఫికేషన్ జారీ, నామినేషన్ల స్వీకరణ, నామినేషన్ పరిశీలన, పోలింగ్ నిర్వహణ కౌంటింగ్ కు అవసరమైన అన్ని ఏర్పాట్లు ప్రణాళికాబద్ధంగా సిద్ధం చేసుకోవాలని అన్నారు. క్రిటికల్ పోలింగ్ కేంద్రాల వద్ద చురుగ్గా ఉండే భద్రత సిబ్బంది నియమించాలని అన్నారు. పోలింగ్ కేంద్రాల వద్ద వెబ్ కాస్టింగ్ సౌకర్యం ఉండాలని, ప్రతి పోలింగ్ కేంద్రం బయట సిసి కేమేరా తప్పనిసరిగా ఏర్పాటు చేయాలని అన్నారు. ఎన్నికల షెడ్యూల్ విడుదల కాగానే గత అనుభవాలను దృష్టిలో ఉంచుకొని సోషల్ ఎలిమెంట్స్ ను బైండోవర్ చేయాలని అన్నారు.ఎన్నికల ప్రచార పరిశీలన, కౌంటింగ్ కేంద్రాలు పోలింగ్ కేంద్రాల వద్ద సాధ్యమైన మేర డ్రోన్ వినియోగించాలని సూచించారు. ఎన్నికల విధుల నిర్వహణకు సంబంధించి మాస్టర్ ట్రైయినర్లు జిల్లాకు చేరుకుంటారని, సిబ్బందికి అవసరమైన శిక్షణ కార్యక్రమాలను ఏర్పాటు చేయాలని అన్నారు. ఎలక్టోరోల్ కు సంబంధించిన అన్ని ఫిర్యాదుల పరిష్కారం చేయాలన్నారు. పోలింగ్ కేంద్రాలు, డిస్ట్రిబ్యూషన్, రిసిప్షన్, స్ట్రాంగ్ రూమ్, కౌంటింగ్ కేంద్రాల ఏర్పాటు చేయాలన్నారు. జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ,లి జిల్లాలో ఖమ్మం కార్పొరేషన్ మినహా 5 మునిసిపాలిటీలు ఏదులాపురం, వైరా, మధిర, కల్లూరు, సత్తుపల్లి లలో ఎన్నికలు నిర్వహించనున్నట్లు తెలిపారు. పోలింగ్ కేంద్రాల వారీగా ఓటర్ జాబితా ప్రచురణ పూర్తి చేశామని అన్నారు. పోలింగ్ కేంద్రాల వద్ద అందుబాటులో ఉన్న వసతుల వివరాలు

టి- పోల్ లో నమోదు చేసినట్లు కలెక్టర్ తెలిపారు.

మున్సిపల్ ఎన్నికలకు సంబంధించి 5 మునిసిపాలిటీల పరిధిలో 241 పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు, 55 మంది ఆర? లు, 55 మంది ఏఆర? లు, 291 మంది పీవో లు, 948 ఓపిఓ లను సిద్ధం చేశామన్నారు . 26 మంది జోనల్ అధికారులు, 10 ఎఫ?స్టి, 10 ఎస?స్టి టీములు ఏర్పాటుచేశామన్నారు. 580 బ్యాలెట్ బాక్స్ లు సిద్ధం చేసినట్లు, 25 సెన్సిటివ్, 32 క్రిటికల్ పోలింగ్ కేంద్రాల గుర్తింపు చేసి, అన్ని చర్యలు చేపట్టనున్నట్లు తెలిపారు. ప్రతి పోలి కేంద్రం వద్ద వెబ్ కాస్టింగ్, బయట సీసీ కెమెరా ఏర్పాటు చేసే దిశగా చర్యలు తీసుకుంటున్నట్లు కలెక్టర్ తెలిపారు.5 పట్టణాలకు సంబంధించి నామినేషన్ల స్వీకరణ కేంద్రాలను గుర్తించామని అన్నారు. బ్యాలెట్ పత్రాల ముద్రణ కొరకు ప్రింటింగ్ ప్రెస్ గుర్తింపు కూడా పూర్తి చేసినట్లు తెలిపారు.

వీడియో కాన్ఫరెన్స్ అనంతరం అధికారులకు మునిసిపల్ ఎన్నికల సంసిద్ధతపై దిశానిర్దేశం చేశారు.

ఈ సమావేశంలో జిల్లా రెవెన్యూ అధికారిణి ఏ. పద్మశ్రీ, జిల్లా ఉపాధికల్పన అధికారి కె. శ్రీరామ్, జిల్లా క్రీడలు, యువజన అభివృద్ధి అధికారి సునీల్ రెడ్డి, మున్సిపల్ కమిషనర్లు శ్రీనివాస రెడ్డి, సంపత్ కుమార్, నర్సింహా, రామచందర్ రావు, గురులింగం, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



# భక్తి శ్రద్ధలతో మార్కండేయ జయంతి వేడుకలు



కాల్వ శ్రీరాంపూర్/జనవరి 21/ అక్షరం న్యూస్:

మండల కేంద్రంలో బుధవారం భక్త మార్కండేయ స్వామి జయంతి ఉత్సవాలను పద్మశాలి కుల బాంధవులు ఘనంగా జరుపుకున్నారు ఈ సందర్భంగా మండల కేంద్రంలోని భక్త మార్కండేయ స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు అనంతరం జెండా ఆవిష్కరించారు మార్కండేయ స్వామి ఆలయం నుండి స్వామి ఫోటోతో మంగళహారలతో ప్రధాన వీధుల మీదుగా ర్యాలీ నిర్వహించారు ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షులు ఉపసర్పంచ్ గోలి సుధాకర్,పద్మశాలి సంఘం మండల అధ్యక్షులు సబ్బని రాజమల్లు,జిల్లా ప్రచార కార్యదర్శి వొడ్నాల శ్రీనివాస్,మాజీ సర్పంచ్ ఆడెపు రాజు, క్యాషియర్ వొడ్నాల రమేష్, ఆడెపు శ్రీనివాస్, గోలి కృష్ణమూర్తి, గోలి శ్రీనివాస్, గోలి శ్రీకాంత్, కాసర్ల శ్రీనివాస్, చేరాల శంకర్, ఎనగందుల సంతోష్, గోలి రంగయ్య, గోలి రమణయ్య, పాషికంటి రవీందర్, వొడ్నాల నరసయ్య, కుమ్మరి కుంట, కుమార్, గూట్ల రాజ్ కుమార్, దాసరి శ్రీనివాస్ మరియు యువకులు తదితరులు పాల్గొన్నారు

## పరామర్శించిన..మాజీ ఐడిసి చైర్మన్



కాల్వ శ్రీరాంపూర్/జనవరి 21/ అక్షరం న్యూస్:

మృతుల కుటుంబాలను పరామర్శించిన మాజీ ఐ డి సి చైర్మన్ ఈద శంకర్ రెడ్డి.కాల్వశ్రీరాంపూర్ మండలం లోని గంగారం గ్రామపంచాయతీ పరిధిలోని ఉషన్న పల్లె గ్రామానికి చెందిన ఇటీవల మరణించిన సీనియర్ పాత్రకేయులు,బాలే శివప్రసాద్ గుండెపోటుతో మరణించగా, వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. శివన్న సేవలు ప్రజల హృదయాల్లో చినస్థాయిగా నిలిచిపోతాయని, నిజాన్ని నిర్భయంగా రాసే సత్త కలిగిన గొప్ప పాత్రికేయుడని, ఆయన సేవలను వారు కొనియాడారు. అలాగే గ్రామంలో మృతి చెందిన కుటుంబాలు నోముల కొమరమ్మ పెండ్లి కొమురయ్య,కొమ్ము లచ్చయ్య,పెండ్లి కొమరమ్మ,గంగుల ఓదమ్మ,కుటుంబాలను పరామర్శించి ప్రగాఢ సానుభూతి వ్యక్తం పరిచారు.ఆయన ఆయ వెంట ముసుగు శ్రీనివాస్, బద్రి,కుసా సతీష్,ఆవుల శ్రీనివాస్,గొడుగు సంపత్, తిరుపతి, ముస్కె రవి,చీర ఓదెలు,రామస్వామి బండారి సంపత్, ముస్కు తిరుపతి, గొడుగు సతీష్, సంపత్ తదితరులు ఉన్నారు.

## హెల్మెట్ తప్పనిసరిగా ధరించాలి

- ఎస్సై వెంకటేష్



కాల్వ శ్రీరాంపూర్/జనవరి 21/ అక్షరం న్యూస్:

రోడ్డు భద్రత, ప్రతి పౌరుడి బాధ్యత అని ఎస? అన్నారు.కాల్వ శ్రీరాంపూర్ మండల కేంద్రంలో రోడ్డు భద్రత వారోత్సవాల్లో భాగంగా అంబేద్కర్ చౌరస్తా వద్ద ఎస? వెంకటేష్ వాహనదారులకు మాట్లాడుతూ హెల్మెట్ తప్పనిసరి ధరించాలని, ద్విచక్ర వాహనదారులకు సూచించారు.హెల్మెట్ కేవలం ట్రాఫిక్ నిబంధన మాత్రమే కాదని, ప్రాణ రక్షణకు అత్యంత కీలకమైన సాధనం అన్నారు. అతివేగం, మద్యం సేవించి వాహనం నడపడం, ట్రాఫిక్ నియమాలు ఉల్లంఘించడం, మొబైల్ ఫోన్ మాట్లాడుతూ డ్రైవింగ్ చేయడం, మైనర్లు వాహనం నడపడలు, కారు నడిపే వాళ్ళు సిటీ బెల్టు ధరించకపోవడం వంటివి వాహన ప్రమాదాలు కారణాలమవుతున్నాయని తెలిపారు. ప్రమాద రహిత ప్రయాణానికి ప్రతి ఒక్కరు నిబంధనలు పాటించాలన్నారు. ప్రాణం ఎంతో విలువైనదన్నారు, వీటన్నిటిని దృష్టిలో ఉంచుకొని వాహనాలు నడపలన్నారు. ఈ కార్యక్రమం లో పోలీస్, వాహనదారులు తదితరులు ఉన్నారు.

# రోడ్డు భద్రతకు పకడ్బందీ చర్యలు..



- జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి
- విద్యాసంస్థలు పిల్లల భద్రతకు అన్ని భద్రతా ప్రమాణాలు పాటించాలి..
- సాంకేతిక లోపాలు ఉన్న ఫిట్?నెస్ సర్టిఫికెట్ లేని బస్సులను అనుమతించవద్దు..

ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ జనవరి 21 (అక్షరం న్యూస్)

విద్యార్థుల భద్రత విషయంలో ఎలాంటి రాజీ పడవద్దని, విద్యాసంస్థలు రవాణా నిబంధనలు ఖచ్చితంగా పాటించాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు. బుధవారం కలెక్టరేట్ లోని కలెక్టర్ చాంబర్ నందు రహదారి భద్రతా మాసోత్సవాల సందర్భంగా చేపడుతున్న చర్యలపై రవాణా శాఖ అధికారులతో జిల్లా కలెక్టర్ సమీక్షించారు. జిల్లాలో రోడ్డు భద్రతను మరింత బలోపేతం చేయడమే లక్ష్యంగా, జాతీయ రోడ్డు భద్రతా మాసం--2026లో భాగంగా, రవాణా శాఖ హన్మకొండ డిప్యూటీ ట్రాన్స్?పోర్ట్ కమిషనర్ జి. సురేష్ రెడ్డి, రవాణాశాఖ కమిషనరేట్ డిప్యూటీ ట్రాన్స్?పోర్ట్ కమిషనర్ అఫ్రిన్ సిద్ధిఖీ లు కలెక్టర్ కు రోడ్డు భద్రతా కార్యక్రమాలపై వివరాలు కలెక్టర్ కు సమర్పించారు.ఇటీవల పెనుబల్లిలో జరిగిన పాఠశాల బస్సు ప్రమాదం నేపథ్యంలో, జిల్లాలోని






అన్ని విద్యాసంస్థల బస్సులు తప్పనిసరిగా రీ--ఇన్?స్పెక్షన్ చేయాలని జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు మొత్తం 764 విద్యాసంస్థల బస్సుల రీ--ఇన్?స్పెక్షన్ చేపట్టామని, సత్తుపల్లి యూనిట్ కార్యాలయం పరిధిలో 153 బస్సులకు గాను 146 బస్సుల రీ--ఇన్?స్పెక్షన్ పూర్తి చేశామని, వైరా యూనిట్ కార్యాలయం పరిధిలో135 బస్సుల్లో 133 బస్సుల తనిఖీలు పూర్తి కాగా, ఒక బస్సు మరమ్మతుల కారణంగా పెండింగ్?లో ఉందని తెలిపారు. లిఖమ్మం పరిధిలో 484 బస్సుల్లో 320 బస్సుల రీ--ఇన్?స్పెక్షన్ పూర్తయినట్లు, మిగిలిన 120 బస్సుల పరిశీలనను త్వరలో పూర్తిచేయనున్నట్లు అధికారులు కలెక్టర్ కు వివరించారు. కొన్ని బస్సులకు ఫిట్?నెస్ సర్టిఫికెట్ లేకపోవడం, ఇంజిన్ సమస్యలు, వాహన వినియోగంలో లేనివిగా గుర్తించడంతో సంబంధిత యాజమాన్యాలకు నోటీసులు జారీ చేసినట్లు తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూలి పిల్లల ప్రాణ భద్రత అత్యంత ముఖ్యమైనది, విద్యాసంస్థల బస్సులు రోడ్డు భద్రతా ప్రమాణాలు తప్పనిసరిగా పాటించాలని నిబంధనలు ఉల్లంఘించిన వాహనాలపై కఠిన చర్యలు తీసుకుంటామని అన్నారు. రవాణా శాఖ ప్రత్యేక ఎన్?ఫోర్స్?మెంట్ డ్రైవ్?లను కొనసాగిస్తూ, రోడ్డు ప్రమాదాల నివారణకు అన్ని చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు.ఇటీవల జరిగిన పాఠశాల బస్సు ప్రమాదాన్ని దృష్టిలో పెట్టుకుని, ఖమ్మం జిల్లాలోని అన్ని విద్యాసంస్థల బస్సులపై ప్రత్యేక రీ--ఇన్?స్పెక్షన్ చేపట్టామని అన్నారు. లోపాలు గుర్తించిన వాహన యాజమాన్యాలకు నోటీసులు జారీ చేసి, లోపాలు సరిచేసే వరకు బస్సులను అనుమతించమని తెలిపారు. రోడ్డు భద్రత ప్రతి ఒక్కరి బాధ్యతని, విద్యాసంస్థల యాజమాన్యాలు, డ్రైవర్లు, తల్లిదండ్రులు జాగ్రత్తలు పాటించాలని సూచించారు. రోడ్డు భద్రత విషయంలో జిల్లా యంత్రాంగం నిరంతరం పర్యవేక్షణ చేస్తూ, ప్రత్యేక ఎన్?ఫోర్స్?మెంట్ డ్రైవ్?లను కొనసాగిస్తుందని తెలిపారు.భవిష్యత్తులో కూడా ఆకస్మిక తనిఖీలు చేపట్టి, నిబంధనల ఉల్లంఘనలకు కఠిన చర్యలు తీసుకుంటామని కలెక్టర్ అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా రవాణా అధికారి ధర్మపురి జగదీష్, మోటార్ వెహికిల్ ఇన్స్పెక్టర్ లు ఎ. వరప్రసాద్, రాజశేఖర్,అధికారులు, తదితరులు ఉన్నారు.



## వైరా శిక్షణ సబ్ రిజిస్ట్రార్ గ బి మాధవ్..

- 8 ఉద్యోగాలు సాధించిన మాధవ్..
- గ్రూప్ 1 లో 36 వా ర్యాంక్..



ఖమ్మం /స్టాఫ్ రిపోర్టర్ వైరా జనవరి 21 (అక్షరం న్యూస్)

గ్రూప్ 1 ఫలితాలలో 36వ ర్యాంక్ సాధించిన వరంగల్ కు చెందిన బి మాధవ్ మంగళవారం డిస్టిక్ రిజిస్టర్ శిక్షణలో భాగంగా వైరాలో సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం నందు శిక్షణ సబ్ రిజిస్ట్రార్ గా బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా కార్యాలయం సిబ్బంది మాధవ్ కు పుష్పగుచ్ఛం అందించి స్వాగతం పలికారు. వరంగల్ కు చెందిన బి మాధవ్ విద్యాభ్యాసం మొత్తం అక్కడే జరిగింది. ఎస్సార్ యూనివర్సిటీలో మెకానికల్ ఇంజనీరింగ్ పూర్తి చేసిన మాధవ్ 2019లో సబ్ ఇన్స్పెక్టర్ గా ఉద్యోగం పొంది 2025 వరకు విధులు నిర్వహించారు. మాధవ తండ్రి పోస్ట్ మాన్ గా విధులు నిర్వహిస్తున్నారు .విద్యాభ్యాసంలో అత్యధిక మార్కులు సాధించుకుంటూ ర్యాంకులు సాధించిన మాధవ్ వరసగా 8 ప్రభుత్వ ఉద్యోగాలు సాధించాడు. 2018లో విఆర?, గ్రూప్ ఫోర్ లో 37వ ర్యాంక్, సివిల్ ఎస్సై ,రైల్వే ఎస్సై, ఫారెస్ట్ బీట్ ఆఫీసర్ ,అసిస్టెంట్ కమాండెంట్, రైల్వే ఇంజనీర్ ఇలా ఉద్యోగాలు వరుసగా సంపాదించిన మాధవ్ గ్రూప్ 1 లో 36వ ర్యాంకు సాధించి ఉమ్మడి ఖమ్మం జిల్లా డిస్టిక్ రిజిస్ట్రార్ శిక్షణ లో భాగంగా వచ్చిన బి మాధవ్ వైరా సబ్ రిజిస్టర్ కార్యాలయం నందు శిక్షణ సబ్ రిజిస్టర్ గా బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా సబ్ రిజిస్టర్ మాధవ్ మాట్లాడుతూ ప్రజలకు మెరుగైన సేవలు అందించడమే తన అద్వేయమని అన్నారు.

## 17 సంవత్సరాలుగా సామాజిక సేవలందిస్తున్నాం

- ఎంతోమంది నిరుపేదలను ఆదుకున్నాం
- డాక్టర్ కాపమురళీకృష్ణ




ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ జనవరి 21 వైరా (అక్షరం న్యూస్)

వైరా లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో గత 17 సంవత్సరాలుగా సమాజంలో అత్యంత నిరుపేదలకు ఆర్థిక సహాయంతో పాటు ఎన్నో సేవలు అందించామని ఫాస్ట్ జిల్లా గవర్నర్ డాక్టర్ కాపా మురళీకృష్ణ వివరించారు వైరా లయన్స్ క్లబ్ అధ్యక్షులు వై బుచ్చి రామారావు ఆధ్వర్యంలో వైరాకు చెందిన కేశవ రాణి కి బుధవారం సాయిబాబా మందిరంలో రాయితీతో కూడిన కుట్టు మిషన్ ను అందించారు ఈ సందర్భంగా మురళీకృష్ణ మాట్లాడుతూ సమాజసేవే పరమావధిగా లయన్స్ క్లబ్ నుండి ఎంతో మందిని ఆదుకున్నామని పేదలను నిరుపేదలను విద్యార్థులను వృద్ధులను చేయూతనందించి కులాలకు మతాలకు అతీతంగా సేవలందించామని ఈ సందర్భంగా పేర్కొన్నారు. పేద వర్గాలు లేని సమాజం చూడటమే లయన్స్ క్లబ్బుల ధ్యేయమని అని అన్నారు 17 సంవత్సరాలుగా నిరుపేద విద్యార్థులకు పైచదువుల నిమిత్తం ఆర్థికంగా కూడా ఆదుకున్నామని క్లబ్ ద్వారా చదువులో రాణించి ఎంతో మంది విద్యార్థిని విద్యార్థులు ఉద్యోగాలు సాధించారని ఆయన తెలిపారు అన్ని వర్గాల వారిని ఆదుకుంటూ సమాజానికి సేవలు అందిస్తున్నామని డాక్టర్ మురళీకృష్ణ తెలిపారు ఈ కార్యక్రమంలో రీజియన్ సెక్రటరీ పెనుగొండ ఉపేందర్ రావ్ క్లబ్ సెక్రటరీ చెరుకూరి శ్రీనివాసరావు ఎల్ సి ఎఫ్ కోఆర్డినేటర్ చింతలపూడి వెంకటేశ్వరరావు లయన్స్ క్లబ్మహిళా కోఆర్డినేటర్ మాది నేని సునీత తదితరులు పాల్గొన్నారు



## సీఎం కప్ క్రీడలను ప్రారంభించిన...ఎంపీడీవో ఏనుగు సురేష్ బాబు, మిట్టపల్లి సర్పంచ్ పోట్రు స్వప్న శరత్



ఖమ్మం/స్టాఫ్ రిపోర్టర్ జనవరి 21 తల్లాడ (అక్షరం న్యూస్)

తల్లాడ మండలంలోని పాత మిట్టపల్లి హై స్కూల్ నందు సీఎం కప్ క్రీడా పోటీలను బుధవారం ఎంపీడీవో సురేష్ బాబు గ్రామ సర్పంచ్ పోట్రు స్వప్న శరత్ వారు ప్రారంభించారు. ఈ పోటీలలో పల గ్రామాల యువ క్రీడాకారులు వాలీబాల్, కబడ్డీ, కోకో, అథ్లెటిక్స్ ఆడనున్నారు. క్రీడాకారులకు భోజన ఏర్పాటు, క్రీడల నిర్వహణకు అవసరమైన సౌకర్యాలు ఆయన కల్పించారు.ఈ సందర్భంగా సర్పంచులు మాట్లాడుతూ.. క్రీడల వలన మానసిక ఉల్లాసంతో పాటు చక్కని ఆరోగ్యం సొంతం చేసుకోవచ్చని, ప్రతిరోజు క్రీడలకు కొంత సమయం కేటాయించినట్లయితే సంపూర్ణ ఆరోగ్యంతో పాటు మానసిక పటుత్వం సాధించవచ్చు అని పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం సీఎం కప్పు నిర్వహించడం అభినందనీయమని తెలియజేస్తూ పాస్టర్లు స్థాయిలో రాణిస్తున్న చిన్నారులు మండల స్థాయిలో కూడా చక్కగా ఆడుతూ జిల్లా స్థాయికి వెళ్లాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో నూతనకల్ సర్పంచ్ తేలపుట్ట శ్రీదేవి, లక్ష్మంపురం సర్పంచ్ ఇనపనూరి అచ్చమ్మ, రామంజవరం గ్రామ సర్పంచ్ కిన్నెర కృష్ణవేణి, గ్రామపంచాయతీ కార్యదర్శులు రాంబాబు, రమాదేవి, రాజ్యలక్ష్మి, లావణ్య,పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## రామలింగయ్యకు ఘన నివాళులు అర్పించిన జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు పరికపల్లి శ్రీను



ఖమ్మం /స్టాఫ్ రిపోర్టర్ జనవరి 22 వైరా (అక్షరం న్యూస్)

ఖమ్మం జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు పెద్ద మునగాల మాజీ సర్పంచ్, పరికపల్లి శ్రీనివాస్ మామ ఇటీవల అనారోగ్యంతో ని మృతి చెందారు బుధవారం ఖమ్మం జిల్లా రూరల్ గొల్లపాడు గ్రామపంచాయతీకి చెందిన బూరుగడ్డ రామలింగయ్య దశదిన కార్యక్రమానికి హాజరైన కొనిజర్ల మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు ఊటుకూరి రంజిత్, రామలింగయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.

## రోడ్డు ప్రమాదాల నివారణ పై అవగాహన సదస్సు



జనగామజిల్లా / రఘునాథపల్లి /( అక్షరం న్యూస్) జనవరి 21:

రఘునాథపల్లి మండలంలో ని గబ్బెటలో వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్ ఆదేశాల మేరకు రోడ్డు ప్రమాదాల నివారణ పై రఘునాథపల్లి పోలీసులు అవగాహన సదస్సు నిర్వహించారు. రోడ్డు పై ప్రయాణం చేసేటప్పుడు ద్విచక్ర వాహనదారులు తప్పక హెల్మెట్ ధరించాలని, మద్యం తాగి వాహనాలు నడపవద్దని, రాంగ్ రూట్లో వాహనాలు నడపవద్దని, త్రిబుల్ రైడింగ్ చేయవద్దని ఏఎస్సై కట్టమల్లు వివరించారు.ఈ కార్యక్రమంలో కానిస్టేబుల్ కిరణ్, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## శాంతియుతంగా, స్వేచ్ఛగా, నిస్పక్షపాతంగా మున్సిపల్ ఎన్నికలు

- **జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ కుమార్ దీపక్**



మంచిర్యాల జిల్లా /?మంచిర్యాల / జనవరి 21 /అక్షరం న్యూస్ – 2026లో జరగనున్న రెండవ సాధారణ మున్సిపల్ ఎన్నికలను శాంతియుతమైన వాతావరణంలో, స్వేచ్ఛగా మరియు నిస్పక్షపాతంగా నిర్వహించేందుకు జిల్లా యంత్రాంగం అన్ని ఏర్పాట్లు చేస్తోందని మంచిర్యాల జిల్లా ఎన్నికల అధికారి మరియు కలెక్టర్ కుమార్ దీపక్ ఒక ప్రకటనలో వెల్లడించారు. ఎన్నికల ప్రక్రియను పారదర్శకంగా నిర్వహించడమే లక్ష్యంగా జిల్లా వ్యాప్తంగా భారత నాగరిక్ సురక్ష సంహిత (దీచీూా) సెక్షన్ 163 ప్రకారం నిషేధాజ్ఞలు అమలు చేస్తున్నట్లు ఆయన స్పష్టం చేశారు. ఎన్నికల నోటిఫికేషన్ వెలువడిన నాటి నుండి నామినేషన్ల స్వీకరణ, పోలింగ్ మరియు ఓట్ల లెక్కింపు వంటి కీలక దశలలో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా చట్ట ప్రకారం కఠినమైన చర్యలు తీసుకోనున్నట్లు పేర్కొన్నారు.ముఖ్యంగా పోలింగ్ ముగిసే సమయానికి 48 గంటల ముందు నుంచే నిబంధనలు మరింత కఠినతరం అవుతాయని, ఈ వ్యవధిలో బహిరంగ సమావేశాలు, ఊరేగింపులు మరియు రాజకీయ ప్రసంగాలను పూర్తిగా నిషేధించినట్లు కలెక్టర్ తెలిపారు. ప్రసార సాధనాలు లేదా ప్రచార సాధనాల ద్వారా ఓటర్లను ప్రభావితం చేసే ఎటువంటి కార్యక్రమాలను నిర్వహించడం నిషిద్ధమని ఆయన హెచ్చరించారు. పోలింగ్ రోజున కేంద్రాల వద్ద అత్యంత అప్రమత్తత అవసరమని తెలుపుతూ, పోలింగ్ కేంద్రాల పరిసరాల్లో ఆయుధాలు కలిగి ఉండటం, ప్రచార వాహనాలను వినియోగించడం మరియు ఐదుగురు కంటే ఎక్కువ మంది వ్యక్తులు గుంపులుగా కూడటం నేరమని వివరించారు. అభ్యర్థులు ఓటర్లను పోలింగ్ కేంద్రాలకు తరలించేందుకు ప్రత్యేకంగా వాహన ఏర్పాట్లు చేయడంపై కూడా నిషేధం విధించినట్లు కలెక్టర్ స్పష్టం చేశారు. ఈ ఎన్నికల నిబంధనలను అతిక్రమించిన వారిపై భారత నాగరిక్ సురక్ష సంహిత చట్టంతో పాటు ఎన్నికల సంఘం నియమావళి ప్రకారం కఠినమైన క్రిమినల్ చర్యలు తీసుకుంటామని ఆయన ఈ సందర్భంగా హెచ్చరించారు.

## జమ్మికుంటలో హోమ్ గార్డ్ బరితెగింపు!


- **వివాహితపై సోషల్ మీడియాలో అసత్య ప్రచారం.. అడిగితే చంపేస్తానని బెదిరింపులు!**
- **పోలీసుల రక్షణ కోరుతున్న బాధితులు.. సీపీ గౌస్ ఆలం, ఏసీపీ మాధవికి విన్నపం.**



కరీంనగర్/జమ్మికుంట/జనవరి 21/అక్షరం న్యూస్: బాధ్యత కలిగిన ఉద్యోగంలో ఉండి రక్షణ కల్పించాల్సిన ఖాకీ యూనిఫామ్ వేసుకుని, ఒక కుటుంబం మధ్య చిచ్చు పెట్టడమే కాకుండా.. ప్రాణహాని తలపెడుతున్నాడో హోమ్ గార్డ్. కరీంనగర్ జిల్లా జమ్మికుంట పట్టణంలో చోటుచేసుకున్న ఈ ఘటన స్థానికంగా కలకలం రేపుతోంది.వివరాల్లోకి వెళ్తే.. జమ్మికుంటకు చెందిన స్వప్న అనే ఓ వివాహిత తన భర్తతో కలిసి జీవిస్తోంది. అయితే, అదే పట్టణానికి చెందిన ప్రభాకర్ అనే హోమ్ గార్డ్ సదరు మహిళపై కక్ష గట్టాడు. ఆమె పని చేసే చోట ఒక వ్యక్తితో అక్రమ సంబంధం పెట్టుకుందంటూ ఆమె భర్తకు వాట్సాప్?లో తప్పుడు మెసేజ్?లు పంపడం మొదలుపెట్టాడు. ఈ మెసేజ్?ల వల్ల దంపతుల మధ్య తీవ్ర గొడవలు జరిగాయి.నిజం తెలుసుకున్న దంపతులు జమ్మికుంట పోలీస్ స్టేషన్?లో ఫిర్యాదు చేయగా, విచారణ చేపట్టిన పోలీసులు ఆ మెసేజ్?లు పంపింది స్థానిక హోమ్ గార్డ్ ప్రభాకర్ అని గుర్తించి అతడిని అరెస్ట్ చేశారు. అయితే, బెయిల్?పై బయటకు వచ్చిన ఆ హోమ్ గార్డ్ ఇప్పుడు మరింత రెచ్చిపోతున్నాడు."మేము ఫిర్యాదు చేశామన్న కోపంతో మమ్మల్ని చంపేస్తాననిబెదిరిస్తున్నాడు. మేము ఎక్కడికి వెళ్తే అక్కడికి వస్తూ నిఘా పెడుతున్నాడు. భయంతో బతకలేకపోతున్నాం" అని బాధితులు సోమవారం మళ్లీ పోలీసులను ఆశ్రయించారు.తమకు ప్రాణహాని ఉందని, కరీంనగర్ సీపీ గౌస్ ఆలం, ఏసీపీ మాధవి చొరవ తీసుకుని తమకు రక్షణ కల్పించాలని, ఆ హోమ్ గార్డ్?పై కఠిన చర్యలు తీసుకోవాలని బాధితులు మీడియా ముందు ఆవేదన వ్యక్తం చేశారు. నిందితుడు పోలీస్ శాఖకు చెందిన వ్యక్తి కావడంతో, ఉన్నతాధికారులు ఎలా స్పందిస్తారో వేచి చూడాలి.

# కార్పొరేషన్ ఆశావాహుల నుండి దరఖాస్తులు స్వీకరణ

- **అధిష్టానం నిర్ణయమే ఫైనల్**
- **సమిష్టిగా కృషి చేసి కాంగ్రెస్ ను గెలిపిద్దాం**
- **టిపిసిసి జనరల్ సెక్రెటరీ నాగా సీతారాములు.**










భద్రాద్రి కొత్తగూడెం / కొత్తగూడెం / జనవరి 21 / అక్షరం న్యూస్ – : కొత్తగూడెం పట్టణంలో గల జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయం నందు త్వరలో జరగనున్న కార్పొరేషన్ పరిధిలోని వివిధ డివిజన్ల నుండి పోటీ చేయు పార్టీ ఆశావాహుల నుండి టిపిసిసి జనరల్ సెక్రెటరీ నాగాసీతారాములు దరఖాస్తులను స్వీకరించారు . ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కార్పొరేషన్ ఎన్నికల్లో సమిష్టిగా పని చేయాలని, అధిష్టానం సర్వే ద్వారా అభ్యర్థుల ఎంపికను నిర్ణయిస్తుందని, కాంగ్రెస్ బలపరిచిన అభ్యర్థుల గెలుపు కోసం కదం తొక్కుదామని, ప్రజా ప్రభుత్వంలో పేదల కోసం తీసుకొచ్చిన అనేక సంక్షేమ , అభివృద్ధి పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్ళాలని సూచించారు

# కార్పొరేషన్ ఎన్నికల ప్రచార జోరు పెంచిన సిపిఐ

- **రామవరం 6 వ డివిజన్ లో విస్తృత సమావేశం.**
- **రామవరం డివిజన్లలో మరింత పట్టు సాదించాలి : సాబీర్ పాషా.**



భద్రాద్రి కొత్తగూడెం / కొత్తగూడెం / జనవరి 21 / అక్షరం న్యూస్ –: : త్వరలో జరగనున్న కొత్తగూడెం మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల ప్రచార జోరును సిపిఐ పెంచింది. ఎన్నికలకు పార్టీ నాయకులు, కార్యకర్తలను సంసిద్ధులను చేసేందుకు జరుగుతున్న డివిజన్ల స్థాయి సమావేశాల్లో భాగంగా రామవరం పరిధిలోని ఆరు డివిజన్ల విస్తృత స్థాయి సమావేశం బుధవారం పార్టీ కార్యాలయం విఠల్ రావు మెమోరియల్ హాల్లో జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిధిగా సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా పాల్గొని మాట్లాడారు. కొత్తగూడెం మున్సిపాలిటీలో అంతర్భాగంగా ఉన్న రామవరం పట్టణంలో సిపిఐకి తిరుగులేదని, అనాదిగా ఇక్కడి ప్రజలు సిపిఐని ఆదరిస్తున్నారని, ప్రజలకు సిపిఐ అందిస్తున్న సేవలే ఇందుకు కారణమన్నారు. కొత్తగూడెం పట్టణ అభివృద్ధి సిపిఐతోనే సాధ్యమని, ప్రజా సమస్యలపై నిరంతరం పోరాడేది తమ పార్టీయేనని స్పష్టం చేశారు. ముఖ్యంగా రామవరం ప్రాంతంలోని డివిజన్లలో పార్టీకి బలమైన పట్టు ఉందని, రాబోయే ఎన్నికల్లో ఈ ఆరు



డివిజన్లలో సిపిఐ జెండా ఎగురవేయడమే లక్ష్యంగా ప్రతి కార్యకర్త పని చేయాలని కోరారు. వార్డుల వారీగా ఉన్న సమస్యలను గుర్తించి, వాటి పరిష్కారానికి ప్రజలతో కలిసి పోరాడాలని సూచించారు. స్థానిక శాసనసభ సభ్యులు కూనంనేని సాంబశివరావు కృషితో కొత్తగూడెం కార్పొరేషన్ పరిధిలో జరిగిన, జరుగుతున్న అభివృద్ధి, నిస్పక్షపాతంగా అమలవుతున్న సంక్షేమ పథకాలను ప్రజల్లోకి వెళ్లాలని ఆయన పిలుపునిచ్చారు. రామవరం ప్రాంత ప్రజలకు పోజేషన్ సర్టిఫికెట్లు, మాజీ కార్మికులు, పేదలు నివసిస్తున్న సింగరేణి క్వార్టర్లపై హక్కు కల్పించేందుకు కృషి జరుగుతోందన్నారు. కార్యకర్తలు ఐక్యమత్యంతో శ్రమించి అభ్యర్థుల విజయానికి కృషి చేయాలని, అప్పుడే మున్సిపల్ కార్పొరేషన్?లో సమస్యలన్యుల గొంతు వినిపిస్తుందని సాబీర్ పాషా ఉద్ఘాటించారు. సమావేశంలో జిల్లా కార్యవర్గ సభ్యులు కంచర్ల జమలయ్య, ఎస్ కె ఫహీమ్, జిల్లా సమితి సభ్యులు భూక్యా శ్రీనివాస్, మునిగడప వెంకటేశ్వర్లు, మునిగడప పద్మ, నాయకులు గోపి కృష్ణ, రంగా రావు, గుత్తుల శ్రీనివాస్, తూముల శ్రీను, మండల రాజు, సుధాకర్, ఖయూమ్, సత్యనారాయణ చారి, జలీల్, షాహీన్, విజయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# టీమ్ ఇండియా బ్యాటింగ్ ఆర్డర్‌లో కీలక మార్పులు



న్యూజిలాండ్ బుధవారం నుంచి ప్రారంభం కానున్న టీ20 సిరీస్‌కు సంబంధించి టీమ్ ఇండియా బ్యాటింగ్ ఆర్డర్‌లో కీలక మార్పులు చోటుచేసుకున్నాయి. గాయం కారణంగా దూరమైన తిలక్ వర్మ స్థానంలో నెంబర్ 3లో ఎవరు ఆడతారనే ఉత్కంఠకు కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్ తెరదించారు. శ్రేయస్ అయ్యర్ జట్టులో ఉన్నప్పటికీ, ఇషాన్ కిషన్‌కే ఆ బాధ్యతలు అప్పగించాలని మేనేజ్మెంట్ నిర్ణయించింది.భారత్ వర్సెస్ న్యూజిలాండ్ మధ్య నాగ్‌పూర్ వేదికగా జరగనున్న మొదటి టీ20 మ్యాచ్‌కు

ముందు కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్ మీడియాతో మాట్లాడాడు. గాయపడిన తిలక్ వర్మ స్థానంలో ఇషాన్ కిషన్ మూడో స్థానంలో బ్యాటింగ్ చేస్తాడని ఆయన స్పష్టం చేశాడు. నిజానికి తిలక్ స్థానంలో శ్రేయస్ అయ్యర్ జట్టులోకి వచ్చినప్పటికీ, ఇషాన్‌ను ఎంచుకోవడానికి గల కారణాన్ని సూర్య వివరించాడు.'ఇషాన్ కిషన్ మా టీ20 ప్రపంచకప్ 2026 జట్టులో సభ్యుడు. ప్రపంచకప్ జట్టులో ఉన్న ఆటగాళ్లకు తగినన్ని అవకాశాలు ఇవ్వడం మా బాధ్యత. అందుకే అతను మూడో స్థానంలో బరిలోకి దిగుతాడు' అని సూర్య పేర్కొన్నారు. ఇషాన్ గత ఏడాదిన్నర కాలంగా భారత్ తరపున ఆడకపోయినప్పటికీ, దేశవాళీ క్రికెట్‌లో అద్భుతమైన ఫామ్‌ను కనబరుస్తున్నాడని సూర్య కితాబు ఇచ్చాడు.శ్రేయస్ అయ్యర్ ఒక స్పెషలిస్ట్ బ్యాటర్ అయినప్పటికీ, అతను కేవలం తిలక్ వర్మకు తాత్కాలిక రీప్లేస్‌మెంట్‌గా మాత్రమే మొదటి మూడు మ్యాచ్‌లకు ఎంపికయ్యాడు. కానీ ఇషాన్ కిషన్ ఇప్పటికే ప్రపంచకప్ ప్రధాన జట్టులో ఉండటంతో, టీమ్ కాంబినేషన్ దృష్ట్యా అతనికే ఓటు వేశాడు. ఒకవేళ 4 లేదా 5వ స్థానాల గురించి చర్చ జరిగితే సమీకరణాలు వేరుగా ఉండేవని, కానీ ప్రస్తుతం నెంబర్ 3కి ఇషానే సరైన ఎంపిక అని కెప్టెన్ స్పష్టం చేశాడు.తన స్వంత బ్యాటింగ్ స్థానం గురించి మాట్లాడుతూ.. సూర్యకుమార్ తాను ఏ స్థానంలోనైనా ఆడటానికి సిద్ధంగా ఉన్నట్లు తెలిపారు. 'నాకు నెంబర్ 4లో మెరుగైన రికార్డు ఉంది. కానీ, జట్టు అవసరాలను బట్టి నెంబర్ 3లో కూడా ఆడగలను. ఒకవేళ సంజూ శాంసన్ అవుట్ అయితే, పరిస్థితిని బట్టి రైట్ హ్యాండ్ బ్యాటర్ అవసరమైతే నేనే ముందుకు వెళ్తాను' అని అన్నాడు.గత కొద్దికాలంగా ఫామ్ లేమితో ఇబ్బంది పడుతున్న సూర్య, తన సహజ సిద్ధమైన ఆట తీరును మార్చుకోనని తేల్చి చెప్పాడు. 'నాకు పరుగులు రాకపోవచ్చు, కానీ నా శైలిని మార్చుకోలేను. గత 3-4 ఏళ్లుగా నాకు సక్సెస్ ఇచ్చిన పద్ధతిలోనే బ్యాటింగ్ చేస్తాను. నెట్స్‌లో నేను ఎప్పుడూ ఆడేలాగే ఆడుతున్నాను' అని ధీమా వ్యక్తం చేశాడు.వ్యక్తిగత రికార్డుల కంటే జట్టు గెలుపే తనకు ముఖ్యమని సూర్య ఈ సందర్భంగా గుర్తు చేశాడు. 'నేను టెన్నిస్ లేదా టీటీ లాంటి వ్యక్తిగత క్రీడలు ఆడితే నా ఫామ్ గురించి ఆందోళన చెందేవాడిని. కానీ ఇది టీమ్ గేమ్. 14 మంది ఆటగాళ్లను చూసుకోవాల్సిన బాధ్యత కెప్టెన్‌గా నాపై ఉంది. జట్టు గెలిస్తే నేను సంతోషిస్తాను' అని ముగించాడు.

# సనాతన ధర్మంపై ఉదయనిధి వ్యాఖ్యలు

**ముమ్మాటికీ విద్వేషపూరితమే అన్న మద్రాస్ హైకోర్టు**

చెన్నై,జనవరి21 అక్షరం న్యూస్:

తమిళనాడు ఉప ముఖ్యమంత్రి ఉదయనిధి స్టాలిన్ 2023లో సనాతన ధర్మంపై చేసిన వ్యాఖ్యలు ముమ్మాటికీ విద్వేష పూరితమైనవే అని మద్రాస్ హైకోర్టు తప్పుపట్టింది. ఉదయనిధి చేసిన వ్యాఖ్యలు అప్పట్లో తీవ్ర దుమారం రేపిన సంగతి తెలిసిందే. తాజాగా దీనిపై మద్రాస్ హైకోర్టు కీలక వ్యాఖ్యలు చేసింది. సనాతన ధర్మంపై ఉదయనిధి వ్యాఖ్యలు విద్వేషపూరిత ప్రసంగమేనని వ్యాఖ్యానించింది. ఉదయనిధి వ్యాఖ్యలను విమర్శిస్తూ.. భాజపా నేత అమిత్ మాలవీయ సోషల్ మీడియాలో పోస్టు పెట్టడంపై దాఖలైన కేసును హైకోర్టు కొట్టేసింది. ఉదయనిధి 2023లో చేసిన వ్యాఖ్యలను వ్యతిరేకిస్తూ.. మాలవీయ చేసిన పోస్టు నేరం కిందకు రాదని పేర్కొంది. సనాతన ధర్మాన్ని అనుసరించేవారే లక్ష్యంగా చేసిన రెచ్చగొట్టే ప్రసంగానికి అది ప్రతిస్పందన మాత్రమేనని స్పష్టం చేసింది. ఉదయనిధి ఉపయోగించిన పదజాలంపై అసహనం వ్యక్తంచేస్తూ.. ఆయన చేసిన వ్యాఖ్యలు విద్వేష పూరిత ప్రసంగం కిందకే వస్తాయని పేర్కొంది. తమిళనాడులో మంత్రి చేసిన వ్యాఖ్యలపై ఎలాంటి కేసు నమోదు కాలేదని, ఇతర రాష్ట్రాల్లో కొన్ని కేసులు నమోదైన విషయాన్ని ప్రస్తావించింది. సెప్టెంబరు 2023లో తమిళనాడులో జరిగిన ఓ కార్యక్రమంలో ఉదయనిధి మాట్లాడుతూ.. 'సనాతన ధర్మాన్ని నిర్మూలించాలి' అని వ్యాఖ్యానించారు. ఇది సామాజిక న్యాయానికి వ్యతిరేకమని పేర్కొన్నారు. దీనిపై అప్పట్లో దేశవ్యాప్తంగా దుమారం చెలరేగింది.

# మావోయిస్టు అడ్డాలో పోలీసుల పాగా

- **కర్రెగుట్టలో వెలిసిన సిఆర్‌పిఎఫ్ క్యాంప్**

ములుగు,జనవరి21 దశాబ్దాలుగా మావోయిస్టులకు సురక్షిత ప్రాంతంగా, వారి ఆయుధ కర్మాగారాలకు , ముఖ్య నాయకులకు షెల్టర్ జోన్‌గా ఉన్న ములుగు జిల్లా వెంకటాపురం మండలంలోని కర్రెగుట్ట అటవీ ప్రాంతం ఇప్పుడు పోలీసుల అధీనంలోకి వచ్చింది. కేంద్ర ప్రభుత్వం తీసుకున్న మావోయిస్టు రహిత భారత్ లక్ష్యంలో భాగంగా, వెంకటాపురం మండలం పామునూరు గ్రామ పరిధిలోని కర్రెగుట్టలపై నూతనంగా ఎఫ్.ఓ.బి బేస్ క్యాంప్‌ను అధికారులు ప్రారంభించారు. సి.ఆర్.పి.ఎఫ్ 39వ బెటాలియన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఈ బేస్ క్యాంప్‌ను సి.ఆర్.పి.ఎఫ్ ఐజీ త్రివిక్రమ్ అధికారికంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఇది దేశ భద్రతా చరిత్రలో ఒక గొప్ప రోజని అభివర్ణించారు. తెలంగాణ ప్రభుత్వ చొరవతో, మురుమూరు బేస్ క్యాంప్ ఏర్పాటు చేసిన కేవలం రెండు నెలల వ్యవధిలోనే దుర్భేద్యమైన కర్రెగుట్టలపై పట్టు సాధించి ఈ రెండో క్యాంప్‌ను ఏర్పాటు చేయడం విశేషమని ఆయన కొనియాడారు. ఈ బేస్ క్యాంప్ ఏర్పాటు వెనుక అధికారుల , ఇంజనీర్ల అలుపెరగని కృషి దాగి ఉంది. వాజేడు మండలం మొరుమూరు బేస్ క్యాంప్ నుండి కర్రెగుట్టల వరకు సుమారు 8.3 కిలోమీటర్ల మేర దట్టమైన అటవీ ప్రాంతంలో రహదారిని నిర్మించారు. భారీ యంత్రాలు, క్రైన్‌ల సహాయంతో గుట్టలపై విశాలవంతమైన రహదారిని నిర్మించడానికి అధికారులు సుమారు 50 రోజుల పాటు అహోరాత్రులు శ్రమించారు. ఈ రహదారి నిర్మాణం పూర్తి కావడంతో ఇప్పుడు బలగాల రాకపోకలు సులభతరం కావడమే కాకుండా, మావోయిస్టుల కదలికలకు అడ్డుకట్ట పడింది. బేస్ క్యాంప్ ప్రారంభం అనంతరం ఐజీ విక్రమ్ పామునూరు గ్రామస్తులతో ముచ్చటించారు.

# వేసవిలో నీటి ఎద్దడి నివారణకు పట్టిష్ట చర్యలు

- **జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష**
- **ఫిబ్రవరి 1 నుంచి 20 రోజుల పాటు గ్రామాలలో త్రాగునీటి సరఫరా పై ప్రత్యేక దృష్టి**
- **సమీకృత జిల్లా కలెక్టరేట్ లో డి.డబ్ల్యూ.ఎస్.ఎం పై సమీక్ష నిర్వహించిన జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష**



పెద్దపల్లి, ప్రతినిధి జనవరి 2 అక్షరం న్యూస్; రాబోయే వేసవిలో జిల్లాలో నీటి ఎద్దడి నివారణకు పట్టిష్ట చర్యలు తీసుకోవాలని లిజిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్షలి అన్నారు. సమీకృత జిల్లా కలెక్టరేట్ లో లిజిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్షలి బుధవారం డి.డబ్ల్యూ.ఎస్.ఎం పై సంబంధిత అధికారులతో రివ్యూ నిర్వహించారు.ఈ సందర్భంగా లిజిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ,లి నీటి ఎద్దడి సమస్య రాకుండా ఉండేందుకు ముందు జాగ్రత్త చర్యలు చేపట్టాలని అన్నారు. గ్రామాలలో త్రాగునీటి లీకేజీ సమస్యలను పూర్తి స్థాయిలో పరిష్కరించాలని అన్నారు. త్రాగునీటి సరఫరాకు సంబంధించి పంపు సెట్ మరమ్మత్తు పనులు పూర్తి చేయాలని అన్నారు. ఫిబ్రవరి 1 నుంచి 20 రోజుల పాటు గ్రామాలలో త్రాగునీటి సరఫరా పై స్పెషల్ డ్రైవ్ నిర్వహించాలని, గ్రామాలలో ఎక్కడైనా త్రాగునీటి సమస్యలు ఉంటే వాటిని స్పెషల్ డ్రైవ్ లో పరిష్కరించాలని, రాబోయే వేసవికాలం నాటికి ఎటువంటి ఇబ్బందుల కావాలని అన్నారు ఈ సమావేశంలో జడ్పీ సీఈఓ నరేందర్,డి.ఆర్.డి.ఓ. కాళిందిని, ఈఈ మిషన్ భగీరథ గంగాధర శ్రీనివాస్ ,పూర్ణ చందర్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రతిభ గల రెడ్డి విద్యార్థులకు అండగా నిలుస్తున్న రెడ్డి కలం మాసపత్రిక


- **ఆల్ఫోర్స్ విద్యాసంస్థ ల చైర్మన్ నరేందర్ రెడ్డి**



జ్యోతి నగర్ ఎన్టిపిసి జనవరి 21 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్

ప్రతిభ గల రెడ్డి విద్యార్థుల కు 'రెడ్డికలం మాస పత్రిక' అండగా నిలుస్తుందని అల్ఫోర్స్ విద్యా సంస్థ ల చైర్మన్ నరేందర్ రెడ్డి అన్నారు.కరీంనగర్ జిల్లా కేంద్రం లో 'రెడ్డి కలం' మాసపత్రిక క్యాలెండరును బుధవారం ఆవిష్కరించారు.ముందుగా నరేందర్ రెడ్డి రెడ్డికలం మాసపత్రిక 2026 సంవత్సరం క్యాలెండరును ఆవిష్కరించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ రెడ్డిలను ఐక్య పరిచేందుకు గాను 'రెడ్డి కలం' మాసపత్రిక ఎనలేని కృషిచేస్తుందన్నారు. రెడ్డి సంక్షేమ సంఘానికి సంబంధించిన వార్తలను ఎప్పటికప్పుడు ప్రచురిస్తూ రెడ్డిలలో చైతన్యాన్ని పెంపొందించడానికి ఈ పత్రిక పాటుపడుతుందన్నారు. దాదాపు 12 సంవత్సరాలకు పైగా వ్యయ ప్రయాసలకోర్చి పత్రికను నిర్వహిస్తున్న 'రెడ్డి కలం మాస పత్రిక' ఎడిటర్ చింతి రెడ్డి లక్ష్మీ కళా కొండల్ రెడ్డి ని ఆయన అభినందించారు. ఈ కార్యక్రమం లో రెడ్డి సంఘం రాష్ట్ర ప్రతినిధులు పెంద్యాల కేశవ రెడ్డి,రెడ్డి కలం మాస పత్రిక ఎడిటర్ చింతిరెడ్డి కొండల్ రెడ్డి, రెడ్డి సంఘం నాయకులు మండాడి మహేందర్ రెడ్డి, అల్ ఇండియా రెడ్డి సంఘం జిల్లా అధ్యక్షులు బీ రెడ్డి కరుణాకర్ రెడ్డి లతో పాటు తదితరులు పాల్గొన్నారు.

# లోక్‌పాల్ తోనే రాజకీయ అవినీతికి అడ్డుకట్ట !




హైదరాబాద్,జనవరి21 అక్షరం న్యూస్:

త్వం శుంఠ అంటే..త్వం శుంఠ అన్నట్లుగా తెలుగు రాష్ట్రాల్లో రాజకీయాలు నడుస్తున్నాయి. అధికారంలో ఉన్నప్పుడు అవినీతికి తెగించడం..వేలకోట్లు సంపాదించడం..అధికారం పోయాక, అధికారంలో ఉన్న పార్టీల అవినీతి గురించి ప్రశ్నించడం చూస్తున్నాం. అధికారంలో ఉన్న వారు, అధికారంలో ఉండి విపక్షం లోకి వచ్చిన వారు చేసిన అవినీతి వల్ల ఇప్పుడు తెలుగు రాష్ట్రాల్లో కోలుకోలేని అప్పుల్లో కూరుకుని పోయాయి. ఇది వాస్తవం. విభజన వల్ల జరిగిన మేలు ఇదే. ఇందుకు నాలుగు పార్టీల నాయకులు బాధ్యులు. బిఆర్‌ఎస్‌గా మారిన టిఆర్‌ఎస్, కాంగ్రెస్, తెలుగుదేశం, వైకాపాలు ఈ అప్పులకు బాధ్యత వహించాలి. తెలుగు రాష్ట్రాల అప్పులను ఈ పార్టీల నుంచి వసూలు చేయాలి. అప్పుడే ఈ రెండు రాష్ట్రాలు అప్పుల ఊబినుండి బయటపడతాయి. ఇకపోతే నేతలకు సవాళ్లు విసురకోవడం అలవాటుగా మారింది. అధికారంలో ఉండగా తాము చేసిన తప్పులను కప్పి పుచ్చుకునేందుకు, ఇప్పుడు అధికారంలో ఉన్న పార్టీలను నిందస్తున్నారు. ఇందులో ఎవ్వరేమీ తక్కువ తినలేదు. అందుకే రాజకీయ అవినీతిపై ఉన్నతస్థాయి దర్యాప్తు జరగాలి. సాధారణ పోలీసులతో ఇది సాధ్యం కాదు. ప్రత్యేక వ్యవస్థను రూపొందించాలి. అన్నా హజారే కోరినట్లుగా లోక్‌పాల్ వ్యవస్థను తీసుకుని రావాలి. అప్పుడే స్వతంత్ర దర్యాప్తు కొనసాగుతుంది. అవినీతిపై నిగ్గు తేలుస్తారు. రాజీకయ పార్టీలు అవినీతికి పాల్పడితే కఠిన చర్యలకు చట్టాలు తేవాలి. ప్రస్తుత సమాజంలో బాగా వేళ్లూనుకున్న అవినీతి ఎక్కడయినా ఉందంటే అది రాజకీయ పార్టీల్లోనే. పటిష్ట లోక్‌పాల్ వ్యవస్థ ద్వారానే అవినీతి నేతలను శిక్షించగలం. అందుకు ప్రజా ఉద్యమాలు రావాలి. ఆప్ ఉద్యమంలా కాకుండా ప్రజలు, మేధావులు కలసి ఉద్యమించాలి. ఇక తెలుగు రాష్ట్రాల విషయాలకు వస్తే జగన్, వైకాపా అవినీతిపై ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదు. కెసిఆర్, ఆయన కుటుంబం, బిఆర్‌ఎస్ నేతల అవినీతిపైనా చర్యలు ముందుకు సాగడం లేదు. తాజాగా కాంగ్రెస్ అవినీతి బట్టబయలు అయ్యింది. ఈ క్రమంలో వీరి అవినీతిపై చర్యలు ఉంటాయనుకోవడం కూడా అత్యాశే అవుతుంది. తెలంగాణ రాజకీయాలను కుదిపేస్తున్న ఫోన్ ట్యాపింగ్ వ్యవహారంలో సిట్ తన దర్యాప్తును ముమ్మరం చేసింది. రెండేళ్లుగా సాలీడు దారంలా సాగుతోంది. ఇందులో భాగంగా తాజాగా మాజీ మంత్రి హరీష్‌రావును సిట్ అధికారులు 7 గంటలపాటు విచారించారు. సిట్ విచారణపై ఇప్పుడు బిఆర్‌ఎస్ నేతలు ఎదురుదాడికి దిగుతున్నారు. రేవంత్ రెడ్డి నీకు దమ్ముంటే నాకు నోటీసులు ఇవ్వడం కాదని, రాజకీయంగా కోట్లాడుదాం అని హరీష్ రావు సవాల్ విసిరారు. కాళేశ్వరం సహా అనేక అవినీతి కేసులు ఉన్నా ఆ పార్టీ నేతలు బరితెగించి మాట్లాడుతున్నారు. వారి అవినీతిని ప్రశ్నిస్తున్న అధికార కాంగ్రెస్ నేతలు తామూ అవినీతి బురదలో కూరుకు పోయారు. ఒక్కో మంత్రి మీద ఒక్కో అవినీతి బయటపడుతోంది. దీనినిబట్ట అవినీతి రాజకీయ పార్టీల హక్కుగా మారిందని అర్థం చేసుకోవాలి. ఫోన్ ట్యాపింగ్, ఈ కార్ రేసు, కాళేశ్వరం వంటివనీ పిచ్చుకుంట్ల, లొట్టపీసు కేసులని బిఆర్‌ఎస్ వాదిస్తోంది. కాగ్రెస్ పై ప్రజలు తిరగబడే రోజులు దగ్గర లోనే ఉన్నాయని హరీష్ రావు వ్యాఖ్యానించడం, ఆయన తప్పించుకునే రాజకీయ తెలివిని ప్రదర్శించారని గుర్తించాలి. ఇకపోతే సింగరేణి సంస్థ నిబంధనలు మార్చి ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తన బావమరిదికి రూ.1,600 కోట్ల టెండర్లు కట్టబెట్టారని బిఆర్‌ఎస్ నేతలు ఆరోపిస్తున్నారు. బొగ్గు కుంభకోణంపై నిగ్గు తేల్చడం కోసం సీబీఐతో విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ సర్కార్ అనేక కుంభకోణాలకు పాల్పడిందని, రాష్ట్రాన్ని అధోగతి పాలు చేసిందని మండిపడ్డారు. మంత్రుల వద్ద వాటాల పంచాయితీ నడుస్తున్నదని దుయ్యబట్టారు. గతంలో సింగరేణిపై ఏ ప్రభుత్వం కూడా అజమాయిషి చేయలేదని, కానీ, రేవంత్ సర్కార్ మాత్రం అజమాయిషీ చేస్తూ, తద్వారా సంస్థను నిర్వీర్యం చేస్తున్నదని దుయ్యబట్టారు. మొత్తానికి వజ్రాన్ని వజ్రంతోనే కోయాలని అంటారు. అవినీతి ఆరోపణలను అవినీతి ఆరోపణలతో తిప్పికొట్టడం ఇప్పుడు రాజకీయ పార్టీలకు అలవాటుగా మారింది. సింగరేణి సంస్థకు నష్టం చేకూరేలా చేస్తున్నారన్న ఆరోపణలు వచ్చినప్పుడు దానిని సరిదిద్దుకొని సంస్థ ఖజానాకు గండి పడకుండా చర్యలు తీసుకోవాల్సిన బాధ్యత అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీది. సింగరేణిపై కాంగరెస్, బిఆర్‌ఎస్ పార్టీలు గద్దల్లా పడి దోచుకుంటున్నారని బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు రామచంద్రరావు ఆరోపించారు. బొగ్గు మంత్రిగా ఉన్నా కిషన్ రెడ్డి ఏం చేస్తున్నట్లు అన్నది చెప్పాలి. కేంద్రం నిజాయితీగా ఎందుకు వ్యవహరించడం లేదు. అవినీతిపరులను ఎందుకు బోను ఎక్కించడం లేదు. ఇవన్నీ శేష ప్రశ్నలు. సాధారణ టెండర్లలోనూ బిడ్ వేసే ముందు కాంట్రాక్టర్లు పనిచేసే ప్రాంతాన్ని సందర్శించి టెండర్ నోటిఫికేషన్‌లో పేర్కొన్న వివరాలతో బేరీజు వేసుకుంటారు. ప్రీబిడ్ సమావేశంలో తమ అనుభవాలు, సమస్యలు, అభ్యంతరాలను అధికారుల ముందు ఉంచి పరిష్కారాలు, వెసులుబాట్లను ప్రతిపాదిస్తారు. కానీ సింగరేణి టెండర్లు మైనింగ్‌కు సంబంధించినవైనందున భౌగోళిక పరిస్థితులతో ముడిపడి ఉంటుంది. అవినీతి వ్యవహారాలు పునరావృతం కాకుండా ఉండాలంటే కచ్చితంగా టెండర్ నోటిఫికేషన్‌లోనే కొత్త షరతులు పెట్టాల్సి ఉంటుంది. ఒడిశా అంగూల్ జిల్లాలోని నైని కోల్‌బ్లాక్‌ను 2015లో దక్కించుకున్న సింగరేణి సంస్థ, 2200 ఎకరాల విస్తీర్ణంలోని ఆ బ్లాకులో 200 ఎకరాల విస్తీర్ణానికి బీఆర్‌ఎస్ హయాంలోనే టెండర్లు పూర్తి చేసి, పనులు అప్పగించింది. కాంపిటీటివ్ బిడ్డింగ్ విధానంలో ఐదేండ్ల పాటు బొగ్గు వెలికితీతకు పిలిచిన ఆ టెండర్లలో ఐదు సంస్థలు పోటీపడ్డాయి. చివరికి వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డికి చెందిన వీపీఆర్ సంస్థ టెండర్ దక్కించుకున్నది. రోజుకు 30వేల క్యూబిక్ మీటర్ల ఓబీని ఈ సంస్థ వెలికి తీస్తున్నది. అతను కూడా రాజకీయ పార్టీకి చెందిన వాడే ఆవడంతో అవినీతికి ఆస్కారం ఏర్పడింది. టెండర్ విధానాన్ని పారదర్శకంగా నిర్వహించాలనుకుంటే సైట్‌ను పరిశీలించిన ప్రతి కంపెనీకి ఇప్పటికే సర్టిఫికెట్లు జారీ చేయాల్సి ఉన్నది. ఆ మేరకు సుశీ కంపెనీతో పాటు పలు కంపెనీలు కూడా పదేపదే అధికారులకు ఫోన్ చేసి తమకు సర్టిఫికెట్ జారీ చేయాలని కోరుతున్నా అధికారులు జారీ చేయలేదంటే.. ప్రభుత్వ పెద్దల ఆదేశాల కోసం వేచి చూస్తున్నారనేది బహిరంగ రహస్యం. అయితే నైనీ టెండర్లకు సంబంధించి అసలు ఈ సర్టిఫికెట్ ఎవరు జారీ చేయాలనే దానిపైనా సింగరేణిలో స్పష్టత లేదనే ప్రచారం జరుగుతుందంటే ప్రక్రియ ఎంత గుడ్డిగా కొనసాగుతున్నదో అర్థం చేసుకోవచ్చు. ఈ వ్యవహారంలో విచారణ జరగాలి. కాంగ్రెస్ రెండేళ్ల పాలనలో వస్తున్న ఆరోపణలపై విచారణ జరగాలి. బిఆర్‌ఎస్ పదేళ్ల పాపాలపైనా విచారణ సాగాలి. చంద్రబాబు, జగన్ పాపాలపైనా విచారణ జరగాలి. అందుకు లోక్‌పాల్ ఒక్కటే శరణ్యం.






# ఒక నిర్లక్ష్యపు చర్య.. జీవితాంతం బాధ మిగిలిస్తుంది

**ప్రమాదాల నివారణకు అందరం కలిసి పనిచేద్దాం : పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝూ**

జ్యోతి నగర్ ఎన్టిపిసి జనవరి 21 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్

రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధిలో రోడ్డు ప్రమాదాల నివారణతో పాటు సురక్షితమైన ప్రయాణ వాతావరణాన్ని ఏర్పాటు చేయడానికి ప్రజలందరూ కలిసి పనిచేయాలని రామగుండం పోలీస్ కమిషనర్ శ్రీ అంబర్ కిషోర్ ఝూ పిలుపునిచ్చారు.రోడ్డు ప్రమాదాల నివారణ లక్ష్యంగా తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన “అరైవ్--అలైవ్” కార్యక్రమంలో భాగంగా బుధవారం మంచిర్యాల డీసీపీ కార్యాలయంలో, మంచిర్యాల డీసీపీ శ్రీ ఎగ్గడి భాస్కర్ అధ్యక్షతన మీడియా అవుట్?రీచ్ డే కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ శ్రీ అంబర్ కిషోర్ ఝూ చేతుల మీదుగా అరైవ్--అలైవ్ వాల్ పోస్టర్లను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా సీపీ మాట్లాడుతూ, వాహనదారులు ఇంటి నుంచి బయలుదేరి సురక్షితంగా గమ్యాన్ని చేరి తిరిగి క్షేమంగా ఇంటికి చేరుకోవాలనే ప్రధాన లక్ష్యంతోనే ఈ అరైవ్--అలైవ్ కార్యక్రమాన్ని చేపట్టామని తెలిపారు.రోడ్డు భద్రత, ట్రాఫిక్ నిబంధనల పాటించడం వ్యక్తిగత బాధ్యత మాత్రమే కాకుండా సమాజానికి సంబంధించిన అంశమని, ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరిస్తే గత సంవత్సరంతో పోలిస్తే ఈ సంవత్సరం రోడ్డు ప్రమాదాలను గణనీయంగా తగ్గించవచ్చని అన్నారు.




హెల్మెట్ ప్రాముఖ్యత అందరికీ తెలిసినప్పటికీ, దాన్ని ధరించకపోవడమే అనేక ప్రమాదాలకు ప్రధాన కారణమవుతోందని పేర్కొన్నారు. రోడ్డు ప్రమాదాల వల్ల కొందరు ప్రాణాలు కోల్పోతుంటే, మరికొందరు శాశ్వత అంగవైకల్యంతో జీవితాంతం బాధపడాల్సి వస్తోందన్నారు. ఎక్కువగా ట్రాఫిక్ నిబంధనల ఉల్లంఘనల వల్లే రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నాయని తెలిపారు.

ప్రతి ఒక్కరూ తమ వంతు బాధ్యతగా రోడ్డు భద్రతపై అవగాహన కల్పిస్తూ, ప్రమాదాల నివారణలో భాగస్వాములు కావాలని సూచించారు. మానవ తప్పిదాలే రోడ్డు ప్రమాదాలకు ప్రధాన కారణమని తెలిపారు. పట్టణాలు, గ్రామాల్లో రోడ్డు భద్రత కమిటీలను ఏర్పాటు చేసినట్లు చెప్పారు. ప్రమాదం జరిగిన ప్రదేశాలను కమిటీ సభ్యులు పరిశీలించి, ప్రమాదానికి గల కారణాలను విశ్లేషించి, ఆ ప్రాంతంలో మళ్లీ ప్రమాదాలు జరగకుండా అన్ని శాఖల అధికారులతో సమన్వయం చేసి తగిన చర్యలు తీసుకుంటున్నామని వివరించారు.

ద్విచక్ర వాహనాలు నడిపే వారు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని సూచించారు. మద్యం సేవించి వాహనాలు నడపడం, రాంగ్ రూట్?లో వెళ్లడం, డ్రైవింగ్ సమయంలో సెల్?ఫోన్ వినియోగించడం, పరిమితికి మించి ప్రయాణికులను ఎక్కించడం, అతివేగం వంటి చర్యలు ప్రమాదాలకు కారణమవుతున్నాయని హెచ్చరించారు.ప్రమాదాల రహిత కమిషనరేట్?గా తీర్చిదిద్దేందుకు మూడు విధానాలను అమలు చేస్తున్నామని తెలిపారు. అవి 1. ఇంజనీరింగ్, 2. ఎడ్యుకేషన్ (అవగాహన), 3. ఎన్ఫోర్స్?మెంట్ (కఠిన అమలు) అని వివరించారు.

సమాజంలోని మారుమూల ప్రాంతాల వరకు సమాచారాన్ని చేరవేసే శక్తి మీడియాకు ఉన్నందున, పోలీస్ శాఖతో సమన్వయంతో మీడియా రోడ్డు భద్రత సందేశాలను ప్రతి ఇంటికి చేరవేయడంలో కీలక పాత్ర పోషించాలని సీపీ కోరారు. అందరం కలిసి“అరైవ్--అలైవ్” లక్ష్యంగా ప్రమాదాల నివారణ,సురక్షిత ప్రయాణం, క్షేమంగా గమ్యం చేరే వాతావరణాన్ని ఏర్పాటు చేద్దామని పిలుపునిచ్చారు.

అనంతరం అధికారులు కలిసి అరైవ్--అలైవ్ వాల్ పోస్టర్లను ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ ఏసీపీ శ్రీనివాస్, సీఐలు ప్రమోద్ రావు, అశోక్, శ్రీలత,నరేష్ కుమార్,ఎస్సైలు పాల్గొన్నారు.



# అనుకున్న టైమ్‌కే వారణాసి విడుదల








సూపర్‌స్టార్ మహేశ్ బాబు ,దర్శకధీరుడు రాజమౌళి కలయికలో తెరకెక్కుతున్న భారీ ప్రాజెక్ట్ 'వారణాసి'పై ఇప్పటికే దేశవ్యాప్తంగా అంచనాలు భారీగా ఏర్పడ్డాయి. రెండు నెలల క్రితం హైదరాబాద్‌లో నిర్వహించిన గ్రాండ్ ఈవెంట్‌లో ఈ సినిమా టైటిల్‌ను అధికారికంగా ప్రకటించడంతో పాటు, విడుదల సంవత్సరాన్ని కూడా మేకర్స్ వెల్లడించారు. అయితే రాజమౌళి సినిమాలు అనుకున్న షెడ్యూల్‌కు కచ్చితంగా పూర్తవుతాయా అనే సందేహం ప్రేక్షకుల్లో కొత్తది కాదు. గత చిత్రాల అనుభవం నేపథ్యంలో, 'వారణాసి' నిజంగా 2027లో విడుదల అవుతుందా? అనే ప్రశ్నలు సోషల్ మీడియాలో గట్టిగానే వినిపించాయి. ఈ నేపథ్యంలో తాజాగా చిత్రబృందం మరోసారి స్పందించి, సినిమా 2027లోనే ప్రేక్షకుల ముందుకు వస్తుందని స్పష్టత ఇచ్చింది. ఈ ప్రకటనతో కొంతమంది అభిమానులు సంతోషం వ్యక్తం చేస్తుండగా, మరికొందరు మాత్రం ఇంకా సందేహాలు వ్యక్తం చేస్తున్నారు. ఉగాది లేదా శ్రీరామనవమి లాంటి పండుగ సీజన్‌లో సినిమా విడుదలయ్యే అవకాశముందని ఫ్యాన్స్ అంచనా వేస్తున్నారు. అయితే, ఇంకా ఏడాది మాత్రమే మిగిలి ఉండటంతో అంత భారీ ప్రాజెక్ట్‌ను ఆలోపు పూర్తి చేయగలరా అనే చర్చ కూడా జోరుగా సాగుతోంది. ఈ చిత్రంలో మహేశ్ బాబు సరసన గ్లోబల్ స్టార్ ప్రియాంక చోప్రా హీరోయిన్‌గా నటిస్తున్నారు. ఇది మహేశ్ కెరీర్‌లోనే కాకుండా, ప్రియాంకకు కూడా ఒక ప్రత్యేకమైన ఇండియన్ ప్రాజెక్ట్‌గా మారనుంది. విలన్ పాత్రలో మలయాళ నటుడు పృథ్వీరాజ్ సుకుమారన్ కనిపించనుండటం మరో హైలైట్. అంతేకాదు, సినిమాలో ఒక కీలక ఘట్టంలో మహేశ్ బాబు రాముడి పాత్రలో కనిపిస్తారని రాజమౌళి ఇప్పటికే వెల్లడించడంతో ఈ అంశంపై కూడా భారీ ఆసక్తి నెలకొంది. 'వారణాసి'ని టైమ్ ట్రావెల్ కాన్సెప్ట్‌తో, భారతీయ పురాణాలు, ఆధునిక సైన్స్‌ను మేళవిస్తూ రూపొందిస్తున్నారని సమాచారం. భారీ బ్జడెట్, అంతర్జాతీయ స్థాయి టెక్నికల్ టీమ్‌తో ఈ సినిమాను తెరకెక్కిస్తున్నట్లు తెలుస్తోంది. అందుకే అభిమానులు 'రిలీజ్ ఆలస్యమైనా పర్వాలేదు, కానీ ఇది లైఫ్‌టైమ్ ఎక్స్‌పీరియన్స్ మూవీ కావాలి' అంటూ సోషల్ మీడియాలో తమ అభిప్రాయాలను వ్యక్తం చేస్తున్నారు. మొత్తానికి, మేకర్స్ 2027 డేట్‌కు కట్టుబడి ఉన్నామని మరోసారి స్పష్టం చేసినప్పటికీ, ఈ సినిమా చుట్టూ ఉన్న క్యూరియాసిటీ మాత్రం రోజు రోజుకీ పెరుగుతూనే ఉంది. 'వారణాసి' ఎప్పుడు వచ్చినా, అది భారతీయ సినిమాకు మరో మైలురాయిగా నిలుస్తుందనే నమ్మకం అభిమానుల్లో బలంగా ఉంది.

## షాహిద్ , తృప్తి దిమ్రిల ఓ రోమియో




బాలీవుడ్ వెండితెరపై మరో క్రేజీ కాంబినేషన్ సందడి చేయబోతోంది. స్టార్ హీరో షాహిద్ కపూర్, సెన్సేషనల్ బ్యూటీ తృప్తి దిమ్రి జంటగా నటిస్తున్న భారీ యాక్షన్ రొమాంటిక్ డ్రామా 'ఓ రోమియో'. ఈ చిత్రం వాలెంటైన్స్ డే కానుకగా ఫిబ్రవరి 13న ప్రేక్షకుల ముందుకు రాబోతుంది. గతంలో 'కమినే', 'హైదర్', 'రంగూన్' వంటి క్లాసిక్ చిత్రాలను అందించిన టాలెంటెడ్ డైరెక్టర్ విశాల్ భరద్వాజ్ నాలుగోసారి షాహిద్ కపూర్‌తో జతకడుతుండటంతో ఈ సినిమాపై భారీ అంచనాలు నెలకొన్నాయి. ప్రముఖ నిర్మాత సాజిద్ నడియాద్వాలా ఈ సినిమాను నిర్మిస్తున్నాడు. సినిమా విడుదల తేదీ దగ్గరపడటంతో మూవీ నుంచి ట్రైలర్‌ను విడుదల చేసింది చిత్రయూనిట్. తాజాగా విడుదలైన ఈ సినిమా ట్రైలర్ సినీ ప్రియులను విశేషంగా ఆకట్టుకుంటోంది. ముంబై అండర్ వరల్డ్ బ్యాక్‌డ్రాప్‌లో సాగే పవర్‌ఫుల్ క్రైమ్ అండ్ లవ్ స్టోరీగా ఈ చిత్రాన్ని తెరకెక్కించినట్లు ట్రైలర్ చూస్తే అర్థమవుతోంది. ముఖ్యంగా షాహిద్ కపూర్ మునుపెన్నడూ లేని విధంగా అత్యంత భయంకరమైన 'వైల్డ్' లుక్‌లో కనిపిస్తూ షాక్ ఇచ్చారు. ఒళ్లంతా టాటూలు, రక్తపు మరకలతో ఉన్న ఆయన లుక్ ప్రస్తుతం వైరల్‌గా మారింది. ఈ చిత్రంలో తృప్తి దిమ్రితో పాటు నానా పటేకర్, అవినాష్ తివారీ, విక్రాంత్ మస్సే, దిశా పటానీ వంటి హేమాహేమీలు కీలక పాత్రల్లో నటిస్తున్నారు. మిల్కీ బ్యూటీ తమన్నా భాటియా ఒక ప్రత్యేక పాత్రలో మెరవనుండటం సినిమాకు మరో ప్రధాన ఆకర్షణగా నిలవనుంది.




# డెకాయిట్‌లో ముగిసిన మృణాల్ యాత్ర



టాలీవుడ్‌లో కంటెంట్‌కు ప్రాధాన్యం ఇచ్చే హీరోగా మంచి గుర్తింపు తెచ్చుకున్న అడివి శేష్ ప్రస్తుతం తన కెరీర్‌లో మరో కీలక దశలో ఉన్నాడు. వరుసగా విభిన్న కథలతో ప్రేక్షకులను ఆకట్టుకుంటూ వస్తున్న శేష్, ఇప్పుడు భారీ అంచనాల మధ్య తెరకెక్కుతున్న తన తాజా చిత్రం 'డెకాయిట్' తో మరోసారి బజ్ క్రియేట్ చేస్తున్నాడు. ఈ సినిమాకు సంబంధించిన తాజా అప్‌డేట్ అభిమానుల్లో మరింత ఆసక్తిని రేపుతోంది. ఈ చిత్రంలో కథానాయికగా నటిస్తున్న మృణాల్ ఠాకూర్ తనకు సంబంధించిన షూటింగ్‌ను పూర్తిగా ముగించుకుంది. ఈ విషయాన్ని చిత్రబృందం అధికారికంగా ప్రకటిస్తూ, సెట్స్‌లో తీసిన కొన్ని ప్రత్యేక ఫోటోలను సోషల్ మీడియాలో షేర్ చేసింది. టీమ్ మొత్తం కలిసి ఉన్న ఈ ఫోటోలు ప్రస్తుతం నెట్టింట వైరల్ అవుతున్నాయి.

అడివి శేష్, మృణాల్ ఠాకూర్ కాంబినేషన్ ఇప్పటికే ప్రేక్షకుల్లో మంచి క్యూరియాసిటీని క్రియేట్ చేసింది. ఇద్దరూ నటనలో మంచి అనుభవం ఉన్నవాళ్లే కావడంతో, ఈ సినిమాలో భావోద్వేగ సన్నివేశాలు బలంగా ఉండబోతున్నాయనే టాక్ వినిపిస్తోంది. ఇటీవలే ఈ హై వోల్టేజ్ డ్రామాకు సంబంధించిన కీలక షెడ్యూల్‌ను పూర్తి చేసినట్లు సమాచారం. మృణాల్ షూటింగ్ ముగియడంతో, ఇకపై సినిమా పోస్ట్ ప్రొడక్షన్ పనులు మరింత వేగంగా సాగనున్నాయి. 'సీతారామం' సినిమాతో తెలుగు ప్రేక్షకులకు మరింత దగ్గరైన మృణాల్ ఠాకూర్, ఈ చిత్రంలో ఎలాంటి పాత్రలో కనిపించబోతుందన్నది ఆసక్తికరంగా మారింది. ఆమె పాత్ర కథలో కీలక మలుపులు తిప్పేలా ఉంటుందని చిత్ర వర్గాలు సూచిస్తున్నాయి. ఇదిలా ఉంటే, 'డెకాయిట్' రిలీజ్ డేట్‌పై కూడా మేకర్స్ స్పష్టత ఇచ్చారు. ఈ సినిమాను ఈ ఏడాది మార్చి 19న ప్రపంచవ్యాప్తంగా గ్రాండ్‌గా విడుదల చేయాలని నిర్ణయించారు. ఉగాది పండుగ సందర్భంగా థియేటర్లలోకి రానున్న ఈ చిత్రం, తెలుగు మరియు హిందీ భాషల్లో ఒకేసారి విడుదల కానుంది. పండుగ సీజన్ కావడంతో బాక్సాఫీస్ వద్ద భారీ ఓపెనింగ్స్ సాధిస్తుందనే అంచనాలు ఉన్నాయి. అడివి శేష్ ఎప్పటిలాగే ఈసారి కూడా కొత్త తరహా కథను ఎంచుకున్నాడు. 'డెకాయిట్' ఒక రొమాంటిక్ యాక్షన్ డ్రామాగా తెరకెక్కుతోంది. ఇప్పటికే విడుదలైన టీజర్‌కు మంచి స్పందన రావడంతో సినిమాపై అంచనాలు మరింత పెరిగాయి. శేష్ లుక్, ప్రెజెంటేషన్ అన్నీ కొత్తగా ఉండటంతో ఈ ప్రాజెక్ట్ ప్రత్యేకంగా నిలుస్తోంది. ఈ చిత్రానికి షానీల్ డియో దర్శకత్వం వహిస్తుండగా, భీమ్స్ సిసిరోలియో సంగీతం అందిస్తున్నారు. అనురాగ్ కశ్యప్, కమలక్ష్మి భాస్కర్ వంటి ప్రముఖులు కీలక పాత్రల్లో నటించడం సినిమాకు అదనపు బలాన్ని ఇస్తోంది.




# పవన్ ఉస్తాద్ కోసం చంద్రబోస్ పట్టు

### మేనరిజానికి తగ్గట్లుగా బ్యాక్ గ్రౌండ్ సాంగ్




పవన్ కల్యాణ్ టైటిల్ రోల్‌లో నటిస్తున్న చిత్రం ఉస్తాద్ భగత్ సింగ్. హరీష్ శంకర్ డైరెక్ట్ చేస్తున్న ఈ మూవీలో శ్రీలీల ఫీ మేల్ లీడ్ రోల్‌లో నటిస్తుండగా.. రాశీఖన్నా కీలక పాత్ర పోషిస్తోంఇ. టాలీవుడ్ టాప్ లీడింగ్ ప్రొడక్షన్ హౌజ్ మైత్రీ మూవీ మేకర్స్ నిర్మిస్తోంది. ఈ మూవీ నుంచి ఇప్పటికే లాంచ్ చేసిన ఫస్ట్ సింగిల్ దేఖ్ లేంగే సాలా నెట్టింటిని షేక్ చేస్తుందని తెలిసిందే. తాజాగా మరో క్రేజీ అప్‌డేట్ అందించారు మేకర్స్. ప్రముఖ లిరిసిస్ట్ చంద్రబోస్ రాసిన బ్యాక్ గ్రౌండ్ సాంగ్ రెడీ అయింది. ఆస్కార్ అవార్డు విన్నర్ చంద్రబోస్ సెన్సేషనల్ లిరిక్స్‌తో పవన్ స్టార్ మేనరిజాన్ని మరోసారి చూపించబోతుంది. వేచి ఉండండి.. అంటూ చంద్రబోస్ రిలిక్స్ సిద్ధం చేస్తున్న స్టిల్‌ను షేర్ చేశారు. ఇప్పుడీ స్టిల్ నెట్టింట వైరల్ అవుతూ మరో బ్లాక్ బస్టర్ సాంగ్ రెడీ అవుతుందని చెప్పకనే చెబుతోంది. దేవీ శ్రీ ప్రసాద్ కంపోజిషన్‌లో విశాల్ దడ్‌లానీ పాడిన రంపంపం రంపంపం స్టెప్పేస్తే భూకంపం.. దేఖ్‌లేంగే సాలా సాంగ్ అంటూ లాంగ్ గ్యాప్ తర్వాత పవన్ కల్యాణ్‌లోని స్టైలిష్ డ్యాన్స్‌ను మరోసారి సిల్వర్ స్క్రీన్‌పై చూపించబోతున్నట్టు విజువల్స్ క్లారిటీ ఇచ్చేశారు. ఇక భగత్.. భగత్ సింగ్ మహంకాళి పోలీస్‌స్టేషన్, పత్తర్ గంజ్, ఓల్డ్ సిటీ. ఈ సారి పర్ ఫార్మన్స్ బద్దలైపోద్ది.. అంటూ ఉస్తాద్ భగత్ సింగ్ గ్లింప్స్‌లో పవన్ కల్యాణ్ తనదైన స్టైల్‌లో డైలాగ్స్ చెబుతూ సినిమాపై క్యూరియాసిటీ పెంచుతున్నాడు. గబ్బర్ సింగ్ లాంటి బ్లాక్ బస్టర్ కాంబినేషన్‌లో వస్తున్న సినిమా కావడంతో అంచనాలు భారీగానే ఉన్నాయి. ఈ చిత్రాన్ని మార్చి చివరి వారంలో లేదా ఏప్రిల్‌లో ప్రేక్షకుల ముందుకు తీసుకొచ్చేందుకు ఎ÷-లాన్ చేస్తుండగా.. మేకర్స్ నుంచి క్లారిటీ రావాల్సి ఉంది.

# ప్రపంచకప్ గెలవాలంటే రోహిత్ శర్మనే కెప్టెన్‌గా ఉండాలి

### మనోజ్ తివారీ సూచన



సీసీ వన్డే ప్రపంచకప్ 2027లో టీమిండియా విజేతగా నిలవాలంటే రోహిత్ శర్మనే కెప్టెన్‌గా కొనసాగించాలని మాజీ క్రికెటర్ మనోజ్ తివారీ అన్నాడు. అసలు కెప్టెన్సీ బాధ్యతల నుంచి రోహిత్ శర్మను తప్పించాల్సిన అవసరం ఏం ఉందని ప్రశ్నించాడు. న్యూజిలాండ్‌తో మూడు వన్డేల సిరీస్‌లో 2-1తో టీమిండియా ఓటమిపాలైన సంగతి తెలిసిందే. 38 ఏళ్ల తర్వాత భారత గడ్డపై న్యూజిలాండ్ వన్డే సిరీస్ గెలిచింది. దాంతో టీమ్‌మేనేజ్‌మెంట్‌పై సర్వత్రా విమర్శలు వ్యక్తమయ్యాయి. ఈ పరాజయం నేపథ్యంలో ఓ స్పోర్ట్స్ వెబ్‌సైట్‌కు ఇచ్చిన ఇంటర్వ్యూలో మనోజ్ తివారీ ఆసక్తికర వ్యాఖ్యలు చేశాడు. 'కెప్టెన్సీ బాధ్యతల నుంచి రోహిత్ శర్మను తప్పించాల్సిన అవసరం ఏం ఉంది? ఇప్పటికీ రోహిత్ శర్మ కెప్టెన్‌గా కొనసాగి ఉంటే న్యూజిలాండ్‌తో వన్డే సిరీస్‌లో ఫలితం మరోలా ఉండేది. ఎందుకంటే రోహిత్ శర్మ సారథ్యంలో భారత్ ఛాంపియన్స్ ట్రోఫీ గెలిచినప్పుడు జట్టు సరైన దిశలో నడుస్తుందని నేను భావించాను. ఇప్పటికీ మించిపోయిందేమీ లేదు. రోహిత్ శర్మకు తిరిగి కెప్టెన్సీ బాధ్యతలు అప్పగించాలి. వన్డే ప్రపంచకప్ సమీపిస్తున్న తరుణంలో బీసీసీఐ తన తప్పును తెలుసుకొని సరిదిద్దుకోవాలి. ఇది ప్రపంచకప్‌కు సంబంధించిన విషయం. ఏదో ఒక ద్వైపాక్షిక సిరీస్ లేదా సాధారణ టోర్నీ గురించి మనం మాట్లాడటం లేదు. దేశం గర్వించే మెగా టోర్నీ కోసం అనుభవం కలిగిన సారథి అవసరం. రోహిత్ శర్మకు అపారమైన అనుభవం ఉంది. అంతర్జాతీయ క్రికెట్‌లో శుభ్‌మన్ గిల్‌కు కెప్టెన్‌గా అనుభవం లేదు. రోహిత్ అతని కంటే చాలా ముందున్నాడు. అనుభవం కలిగిన కెప్టెనా? కాదా? అనేది వారి ఫీల్డ్ సెటప్, బౌలింగ్ మార్పులు, ఏ బౌలర్‌తో ఏ ఎండ్ నుంచి బౌలింగ్ చేయిస్తున్నారు? అనే విషయాలతో తెలిసిపోతుంది. హిత్ శర్మ.. శుభ్‌మన్ గిల్ కంటే ఎంతో గొప్ప సారథి. అందుకే హిట్ మ్యాన్ సక్సెస్‌ఫుల్ కెప్టెన్‌గా నిలిచాడు. శుభ్‌మన్ గిల్ కెప్టెన్సీలో కూడా భారత్ ప్రపంచకప్ గెలవవచ్చు. కానీ రోహిత్‌తో పోల్చినప్పుడు అతను అనుభవం లేని కెప్టెన్‌గా కనిపిస్తున్నాడు. గిల్ కెప్టెన్సీలో కంటే రోహిత్ సారథ్యంలో టీమిండియా గెలిచే అవకాశాలు ఎక్కువగా ఉంటాయి.' అని మనోజ్ తివారి చెప్పుకొచ్చాడు.




# టాప్‌లోకి దూసుకెళ్లిన డారిల్ మిచెల్

న్యూజిలాండ్ స్టార్ బ్యాటర్ డారిల్ మిచెల్ వన్డే ర్యాకింగ్స్?లో అగ్రస్థానానికి చేరుకున్నాడు. అంతర్జాతీయ క్రికెట్ కౌన్సిల్ తాజాగా విడుదల చేసిన ర్యాంకింగ్స్‌లో మిచెల్ ఒక స్థానం మెరుగుపర్చుకొని టాప్ ర్యాంక్ దక్కించుకున్నాడు. ప్రస్తుతం మిచెల్ 845 రేటింగ్స్?తో టాప్?లో ఉన్నాడు. నిన్నటిదాకా టాప్?లో ఉన్న టీమ్‌ఇండియా స్టార్ బ్యాటర్ విరాట్ కోహ్లీ ఒక స్థానం కోల్పోయి (795 రేటింగ్స్) రెండో ప్లేస్‌కు పడిపోయాడు. మరో స్టార్ బ్యాటర్ రోహిత్ శర్మ కూడా ఒక స్థానం దిగజారి (757 రేటింగ్స్) నాలుగో ప్లేస్?లో కొనసాగుతున్నాడు. ఇక టీమ్‌ఇండియా కెప్టెన్ శుభ్?మన్ గిల్ (723 రేటింగ్స్) ఐదో స్థానంలో ఉన్నాయి. అటు సీనియర్ బ్యాటర్ కేఎల్ రాహుల్ ఒక స్థానం మెరుగుపర్చుకొని టాప్ 10లోకి దూసుకొచ్చాడు. అతడు 670 రేటింగ్ పాయింట్లతో పదో ప్లేస్?లో కొనసాగుతున్నాడు. దీంతో టాప్ 10లో నలుగురు టీమ్‌ఇండియా బ్యాటర్లు ఉన్నారు. టీమ్‌ఇండియా స్టార్ బ్యాటర్ విరాట్ కోహ్లీ గతవారమే నెం 1 దక్కించుకున్నాడు.

గతేడాది సౌతాఫ్రికా, తాజాగా న్యూజిలాండ్?తో సిరీస్‌లో రాణించడంతో విరాట్, దాదాపు నాలుగేళ్ల తర్వాత వన్డే ర్యాంకింగ్స్‌లో అగ్రస్థానం దక్కించుకున్నాడు. అయితే ఒక్క వారంలోనే కోహ్లీ టాప్ ప్లేస్ కోల్పోయాడు. ఇటీవల భారత్‌తో జరిగిన వన్డే సిరీస్ ను న్యూజిలాండ్ 2-1 తేడాతో నెగ్గింది. ఈ సిరీస్?లో కివీస్? విజ యంలో డారిల్ మిచెల్ కీలక పాత్ర పోషించాడు. నిర్ణయాత్మకమైన మూడో వన్డేలో మిచెల్ 137 పరుగులతో రాణించాడు. ఇక ఓవరాల్‌గా సిరీస్?లో 352 పరుగులు బాది సత్తా చాటాడు. దీంతో మూడు మ్యాచ్?ల వన్డే సిరీస్?లో అత్యధిక పరుగులు బాదిన న్యూజిలాండ్ బ్యాటర్?గా రికార్డు కొట్టాడు. ఓవరాల్?గా ఈ లిస్ట్‌లో పాకిస్థాన్ బ్యాటర్ బాబర్ ఆజమ్ (360 పరుగులు లబ వెస్టిండీస్, 2016), శు భ్‌మన్ గిల్ (360 పరుగులు లబ న్యూజిలాండ్) మిచెల్ కంటే ముందున్నారు. కాగా, వన్డే ర్యాకింగ్స్‌లో అగ్రస్థానం దక్కించుకోవడం మిచెల్‌కు ఇది రెండోసారి. గతేడాది అక్టోబర్?లో తొలిసారి మిచెల్ నెం 1 ర్యాంక్‌కు చేరుకున్నాడు. అయితే తొలిసారి అతడు కేవలం మూడు రోజులే టాప్ ప్లేస్‌లో ఉన్నాడు. అక్టోబర్‌లో అస్ట్రేలియాపై అద్భుతమైన ప్రదర్శనతో నవంబర్‌లో డారిల్ మిచెల్‌ను వెనక్కినెట్టి రోహిత్ శర్మ అగ్రస్థానం దక్కించుకున్నాడు.

# తొలి టీ20లో భారత్ ఘనవిజయం

## అభిషేక్ సుడిగాలి ఇన్నింగ్స్

## రింకూ మెరుపులు



నాగ్‌పూర్: స్వదేశంలో న్యూజిలాండ్‌తో వన్డే సిరీస్‌ను కోల్పోయిన భారత జట్టు.. బుధవారం నుంచి ఆరంభమైన ఐదు మ్యాచ్‌ల టీ20 సిరీస్‌ను ఘనవిజయంతో ప్రారంభించింది. పరుగుల వరద పారిన మ్యాచ్‌లో టీమ్‌ఇండియాదే పైచేయి అయింది. ఇరుజట్ల మధ్య నాగ్‌పూర్ వేదికగా జరిగిన మొదటి టీ20లో సూర్య సేన.. 48 పరుగుల తేడాతో కివీస్?ను చిత్తుచేసి సిరీస్‌లో 1-0 ఆధిక్యాన్ని సాధించింది. ఆతిథ్య జట్టు నిర్దేశించిన 239 పరుగుల రికార్డు ఛేదనలో న్యూజిలాండ్.. 20 ఓవర్లకు 190/7కే పరిమితమైంది.

ఛేదనలో గ్లెన్ ఫిలిప్స్ (40 బంతుల్లో 78, 4 ఫోర్లు, 6 సిక్స్‌లు), మార్క్ చాప్‌మన్ (24 బంతుల్లో 39, 4 ఫోర్లు, 2 సిక్స్‌లు) పోరాడారు. మ్యాచ్‌లో మొదట టాస్ ఓడి బ్యాటింగ్‌కు వచ్చిన టీమ్‌ఇండియా.. అభిషేక్ శర్మ (35 బంతుల్లో 84, 5 ఫోర్లు, 8 సిక్స్?లు) వీర విహారానికి తోడు ఆఖర్లో రింకూ సింగ్ (20 బంతుల్లో 44 నాటౌట్, 4 ఫోర్లు, 3 సిక్స్‌లు) మెరుపులతో ఆ జట్టు 20 ఓవర్లలో 7 వికెట్లు కోల్పోయి 238 రన్స్ చేసింది. అభిషేక్?కు 'ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్' దక్కింది. ఇరుజట్ల మధ్య రెండో టీ20 ఈనెల 23న రాయ్‌పూర్‌లో జరుగుతుంది.

### ఫిలిప్స్‌పోరాటం..

భారీ ఛేదనలో కివీస్ స్కోరుబోర్డు పరుగులేమీ చేరకముందే కాన్వే, రచిన్ వికెట్లను కోల్పోయింది. అర్ష్‌దీప్ తొలి ఓవర్లోనే శాంసన్ డైవింగ్ క్యాచ్‌తో కాన్వే ఔట్ అవగా రెండో ఓవర్లో హార్ధిక్.. రచిన్‌ను వెనక్కిపంపి ఆ జట్టును దెబ్బతీశాడు. ఈ క్రమంలో క్రీజులోకి వచ్చిన ఫిలిప్స్. భారత బౌలర్లపై ఎదురుదాడికి దిగాడు. మరో ఓపెనర్ టిమ్ రాబిన్సన్ (21)తో కలిసి మూడో వికెట్?కు 51 రన్స్? జోడించాడు.

7వ ఓవర్లో బంతినందుకున్న వరుణ్. రాబిన్సన్‌ను బోల్తా కొట్టించినా బౌండరీలు, సిక్స్‌లతో రెచ్చిపోయిన ఫిలిప్స్ 29 బంతుల్లో ఫిఫ్టీ పూర్తిచేశాడు. అతడికి చాప్‌మన్ (39) అండగా నిలిచాడు. లక్ష్యం దిశ గా సాగుతున్న ఈ జోడీని అక్షర్.. 14వ ఓవర్లో ఫిలిప్స్‌ను ఔట్? చేసి భారత్‌కు బ్రేక్ ఇ చ్చాడు. అదే ఊపు లో వరుణ్.. చాప్?మన్‌నూ పెవిలియన్‌కు పంపాడు. ఆ తర్వాత కివీస్ బ్యాటర్ల మెరుపులు ఆ జట్టు ఓటమి అంతరాన్ని మాత్రమే తగ్గించాయి.

### అభిషేక్ సిక్సర్ల మోత

భారత ఇన్నింగ్స్‌లో అభిషేక్ ఆటే హైలైట్. తనదైన శైలిలో రెచ్చిపోయిన ఈ పంజాబ్ కుర్రాడు.. ఆరంభం నుంచే కివీస్‌బౌలర్లపై సిక్సర్లతో విరుచుకుపడ్డాడు. సంజూ శాంసన్ (10), రెండేండ్ల తర్వాత జట్టులోకి వచ్చిన ఇషాన్ కిషన్ (8) నిరాశపరిచినా కెప్టెన్ సూర్యకుమార్ (32) అండతో అతడు ప్రత్యర్థి బౌలర్లకు చుక్కలు చూపించాడు. డఫ్ఫీ తొలి ఓవర్లో ఆఖరి బంతికి సిక్సర్‌గా మలిచి పరుగుల వేట మొదలుపెట్టిన అతడు.. జెమీసన్ 5వ ఓవర్లో రెండు సిక్స్‌లు కొట్టాడు. సూర్య కూడా దూకుడుగా ఆడటంతో రన్?రేట్? పరుగులు పెట్టింది. ఫిలిప్స్ 8వ ఓవర్లో హ్యాట్రిక్ ఫోర్లు బాదిన అభిషేక్ 22 బంతుల్లోనే అర్ధ శతకం పూర్తిచేశాడు.

ఈ ఇద్దరి బాదుడుతో 8.4 ఓవర్లలోనే భారత స్కోరు వంద పరుగుల మార్కును దాటింది. క్రీజులో కుదురుకున్నట్టే కనిపించిన సూర్య.. డ్రింక్స్ విరామం అనంతరం శాంట్నర్‌వేసిన 11వ ఓవర్లో నాలుగో బంతికి రాబిన్సన్‌కు క్యాచ్ ఇచ్చి వెనుదిరిగాడు. సోధి వేసిన మరుసటి ఓవర్లోనే అభిషేక్.. 4, 6, 6తో సెంచరీకి చేరువగా వచ్చినా ఆఖరి బంతికి జెమీసన్ చేతికి చిక్కాడు. హార్ధిక్ (16 బంతుల్లో 25, 3 ఫోర్లు, 1 సిక్స్) ఉన్నంతసేపు మెరుపులు మెరిపించినా డఫ్ఫీ 16వ ఓవర్లో చాప్‌మన్‌కు క్యాచ్ ఇచ్చాడు. ఆఖర్లో రింకూ.. 18వ ఓవర్లో 14, 20వ ఓవర్లో 21 రన్స్ రాబట్టడంతో భారత్ భారీ స్కోరు చేసింది.

# హార్దిక్ పాండ్యాపై ఆకాశ్ చోప్రా ప్రశంసల జల్లు



స్టార్ ఆల్‌రౌండర్ హార్దిక్ పాండ్యాపై మాజీ క్రికెటర్, కామెంటేటర్ ఆకాశ్ చోప్రా ప్రశంసల జల్లు కురిపించాడు. హార్దిక్ పాండ్యాలా బంతితో పాటు బ్యాట్‌తో రాణించే ఆటగాడు ఈ ప్రపంచంలోనే లేడని కొనియాడాడు. అతను లేకుంటే టీమిండియా కాంబినేషన్ అసంపూర్ణమని అభిప్రాయపడ్డాడు. హార్దిక్ పాండ్యాతోనే టీమిండియాకు సరైన కాంబినేషన్ లభిస్తుందని తెలిపాడు. ఐసీసీ టీ20 ప్రపంచకప్ 2026 ముందు టీమిండియా తమ చివరి ద్వైపాక్షిక టీ20 సిరీస్‌కు సిద్ధమైంది. న్యూజిలాండ్‌తో ఐదు టీ20ల సిరీస్‌లో బరిలోకి దిగనుంది. టీమ్ కాంబినేషన్‌ను ÷నైల్ చేసేందుకు మేనేజ్‌మెంట్ ఈ సిరీస్‌ను వాడుకోనుంది. ఈ సిరీస్ నేపథ్యంలోనే తన యూట్యూబ్ ఛానెల్ వేదికగా మాట్లాడిన ఆకాశ్ చోప్రా..

టీమిండియాకు హార్దిక్ పాండ్యా ఎంత కీలకమో వివరించాడు. 'హార్దిక్ పాండ్యా లేకుంటే టీమిండియా కాంబినేషన్ అసంపూర్ణంగా ఉంటుంది. ఈ ప్రపంచంలోనే హార్దిక్ లాంటి ఆటగాడు మరొకరు లేరు. బ్యాట్‌తో పాటు బంతితో ఈ దేశంలోనే మరెవరూ రాణించలేరు. హార్దిక్ పాండ్యా కొత్త బంతితో బౌలింగ్ చేయగలడు. అలాగే డెత్ ఓవర్లలో కూడా జట్టుకు ఉపయోగపడగలడు. వరుణ్ చక్రవర్తి లేదా కుల్దీప్ యాదవ్‌ను తుది జట్టులో ఆడించాలనుకుంటే.. అప్పుడు 8వ స్థానంలో బ్యాటింగ్ చేసే ఆటగాడు కూడా కావాలి. ఇలా అన్ని కావాలంటే కుదరదు. ఎందుకంటే 12 మంది ఆటగాళ్లను ఆడించలేం. కేవలం హార్దిక్ పాండ్యా మాత్రమే ఈ లోటును భర్తీ చేయగలడు. అతను కొత్త బంతితో పాటు డెత్ ఓవర్లలోనూ తన బౌలింగ్‌తో ప్రభావం చూపగలడు. భారత్ గెలిచిన టీ20 ప్రపంచకప్ 2024 ÷నైల్లోనూ ఆఖరి ఓవర్‌ను హార్దిక్ పాండ్యానే వేశాడు. హార్దిక్ ఒక్కడే ఇలా చేయగలడు. అతనిలాంటి ఆటగాడు మరెక్కడా దొరకడు. న్యూజిలాండ్‌తో సిరీస్ భారత్‌కు చాలా కీలకం. న్యూజిలాండ్ కూడా పూర్తి సన్నద్ధతతో వచ్చింది. వన్డే సిరీస్‌కు కొందరు ఆటగాళ్లు దూరంగా ఉన్నా.. టీ20 సిరీస్‌లో మాత్రం పూర్తి స్థాయి జట్టుతో బరిలోకి దిగుతుంది. వారి ప్రధాన టీ20 ప్రపంచకప్ జట్టు ఆడుతోంది. టీమిండియా ఇద్దరు పేసర్లు, ముగ్గురు స్పిన్నర్లతో ఆడుతారా? వారికి ఏ బ్యాటర్లు అవసరం? తిలక్ వర్మ ఫిట్‌గా ఉంటే.. రింకూ సింగ్‌కు అవకాశం ఇస్తారా? శ్రేయస్ అయ్యర్‌నే కొనసాగిస్తారా? అనే ప్రశ్నలకు ఈ సిరీస్‌లో సమాధానాలు రాబట్టాల్సి ఉంది.'అని ఆకాశ్ చోప్రా చెప్పుకొచ్చాడు.

# టీ20 ప్రపంచ కప్ 15 జట్ల స్క్వాడ్స్ విడుదల

టీ20 ప్రపంచ కప్ కోసం 15 జట్లను ప్రకటించారు. అంతకుముందు, 15 మంది సభ్యులతో కూడిన టీం ఇండియా జట్టును ప్రకటించారు. దీని తర్వాత, ఇంగ్లాండ్ క్రికెట్ బోర్డు మరియు ఆస్ట్రేలియన్ క్రికెట్ బోర్డు టీ20 ప్రపంచ కప్ కోసం తాత్కాలిక జట్లను ప్రకటించాయి. ఇప్పుడు దక్షిణాఫ్రికా, న్యూజిలాండ్, బంగ్లాదేశ్ మరియు ఆఫ్ఘనిస్తాన్ కూడా తమ టీ20 ప్రపంచ కప్ జట్లను ప్రకటించాయి. దీని ప్రకారం, రాబోయే టీ20 ప్రపంచ కప్‌లో పాల్గొనే 15 జట్లు ఈ క్రింది విధంగా ఉన్నాయి.



**భారత టీ20 జట్టు:** సూర్యకుమార్ యాదవ్ (కెప్టెన్), అక్షర్ పటేల్ (వైస్ కెప్టెన్), అభిషేక్ శర్మ, తిలక్ వర్మ, హార్దిక్ పాండ్యా, శివమ్ దూబే, సంజూ శాంసన్ (వికెట్ కీపర్), జస్ప్రీత్ బుమ్రా, అర్షదీప్ సింగ్, వరుణ్ చక్రవర్తి, హర్షిత్ రాణా, వాషింగ్టన్ కీపర్ (వాషింగ్‌టన్ కీపర్), క్వింగ్టన్ కీపర్ రింకూ సింగ్.

**జింబాబ్వే:** సికందర్ రజా (కెప్టెన్), బ్రియాన్ బెన్నెట్, ర్యాన్ బర్లే, గ్రేమ్ క్రీమర్, బ్రాడ్లీ ఎవాన్స్, ÷-లక్లైవ్ మదాండే, టినోటెండా మపోసా, తడివానాషే మారుమణి, వెల్లింగ్‌టన్ మసకద్జా, టోనీ మునియోంగా, తషింగా ముసెకివా, లబెస్సింగ్ ముజారబానీ, రిచెర్డ్ నైగ్రావానీ, ÷-లబెస్సింగ్ ముజారబానీ,

**ఇంగ్లాండ్ టీ20 జట్టు (తాత్కాలిక):** హ్యారీ బ్రూక్ (కెప్టెన్), రెహాన్ అహ్మద్, జోఫ్రా ఆర్చర్, టామ్ బాంటన్, జాకబ్ బెథెల్, జోస్ బట్లర్, సామ్ కుర్రాన్, లియామ్ డాసన్, బెన్ డకెట్, విల్ జాక్స్, జామీ ఓవర్టన్, ఆదిల్ రషీద్, ఫిల్ సాల్ట్, జోష్ టోంగ్, ల్యూక్ వుడ్.

**ఆస్ట్రేలియా టీ20 జట్టు (తాత్కాలిక):** మిచెల్ మార్ష్ (కెప్టెన్), జేవియర్ బార్ట్‌లెట్, కూపర్ కొన్నోలీ, పాట్ కమ్మిన్స్, టిమ్ డేవిడ్, కామెరాన్ గ్రీన్, నాథన్ ఎల్లిస్, జోష్ హాజిల్‌వుడ్, ట్రావిస్ హెడ్, జోష్ ఇంగ్లిస్, మాథ్యూ కుహ్నెమాన్, ÷-లగెన్ మాక్స్‌వెల్, మాథ్యూ షార్ట్, మార్కస్ స్టోయినిస్, ఆడమ్ జంపా.

**ఒమన్ టీ20 జట్టు:** జతీందర్ సింగ్ (కెప్టెన్), వినాయక్ శుక్లా, మహ్మద్ నదీమ్, షకీల్ అహ్మద్, హమ్మద్ మీర్జా, వసీం అలీ, కరణ్ సోనోవాల్, షా÷సైల్, నదీమ్ ఖాన్, సుఫ్యాన్ మెహమూద్, జై ఒడెదర, షఫీక్ జాన్, ఆశిష్ రమానంది, హసీన్ ఒడెదర, జితీన్.

**దక్షిణాఫ్రికా టీ20 జట్టు:** ఐడెన్ మార్క్రామ్ (కెప్టెన్), క్వింటన్ డి కాక్, టోనీ డి జోర్జి, డెవాల్డ్ బ్రీవిస్, డేవిడ్ మిల్లర్, డొనోవన్ ఫెరీరా, మార్కో జాన్సెన్, కేశవ్ మహరాజ్, కగిసో రబడ, క్వేనా మఫాకా, లుంగి ఎన్‌గిడి, జాసన్ స్మిత్, కార్బిన్, జార్జి లిన్నియా, జార్జి లిన్నియా.

**నెదర్లాండ్స్ టీ20 జట్టు:** స్కాట్ ఎడ్వర్డ్స్ (కెప్టెన్), కోలిన్ అకెర్మాన్, నోహ్ క్రూస్, బాస్ డి లీడే, ఆర్యన్ దత్, ఫ్రెడ్ క్లాసెన్, కైల్ ÷-లక్లైన్, మైఖేల్ లెవిట్, జాక్ లియోన్-కాచెట్, మాక్స్ ఓ'డౌడ్, లోగాన్ వాన్ బీక్, టిమ్ వాన్ మ్వెలోఫ్, టిమ్ వాన్ మ్వెలోఫ్ మీకెరెన్, సాకిబ్ జుల్ఫికర్.

**ఆఫ్ఘనిస్థాన్ టీ20 జట్టు:** రషీద్ ఖాన్ (కెప్టెన్), నూర్ అహ్మద్, అబ్దుల్లా అహ్మద్‌జాయ్, సైదిఖుల్లా అటల్, ఫజల్‌హాక్ ఫరూకీ, రహ్మానుల్లా గుర్బాజ్, నవీన్ ఉల్ హక్, మహ్మద్ ఇషాక్, షాహిదుల్లా కమల్, మహ్మద్ నబీ, అజ్మతుల్లా నబీ, అజ్మతుల్లా నబీ, అజ్మతుల్లా నబీజే దర్విష్ రసూలీ, ఇబ్రహీం జద్రాన్.

**నమీబియా టీ20 జట్టు:** గెర్హార్డ్ ఎరాస్మస్ (కెప్టెన్), జేన్ గ్రీన్, బెర్నార్డ్ స్కోల్ట్జ్, రూబెన్ ట్రంపెల్మాన్, ఏఏ స్మిత్, జాన్ ఫ్రీలింక్, లారెన్ స్టీన్‌క్యాంప్, మలన్ క్రుగర్, నికోల్ లాఫ్టీ-ఈటన్, జాక్ బ్రాసెల్, బెన్ షికోంగో, ఏఅ బాల్ట్, డిలాన్ లీచర్, చిఖ హీంగెబర్గ్, మాక్స్ హింగో.

**న్యూజిలాండ్ టీ20 జట్టు:** మిచెల్ సాంట్నర్ (కెప్టెన్), ఫిన్ అలెన్, మైఖేల్ బ్రేస్‌వెల్, మార్క్ చాప్‌మన్, డెవాన్ కాన్వే, జాకబ్ డఫీ, లాకీ ఫెర్గూసన్, మాట్ హెన్రీ, డారిల్ మిచెల్, ఆడమ్ మిల్నే, జేమ్స్ నీషమ్, ÷-లగెన్ ఫిలిప్స్, రాచిన్ రవీంద్ర, టిమ్ సీఫెర్ట్, ఇష్ సోధి.

**ఐర్లాండ్ టీ20 జట్టు:** పాల్ స్టిర్లింగ్ (కెప్టెన్), మార్క్ అడైర్, రాస్ అడైర్, బెన్ కాలిట్జ్, కర్టిస్ కాంపర్, గారెత్ డెలానీ, జార్జ్ డాక్రెల్, మాథ్యూ హంఫ్రీస్, జోష్ లిటిల్, బారీ మెక్‌కార్తీ, హ్యారీ టెక్టర్, టిమ్ టెక్టర్, లోర్కాన్ టక్కర్, బెన్ వైట్, క్రెయిగ్ యంగ్

**బంగ్లాదేశ్:** లిటన్ దాస్ (కెప్టెన్), తాంజిద్ హసన్, పర్వేజ్ హుళస్సేన్ ఎమాన్, సైఫ్ హసన్, తౌహిద్ హృదయ్, షమీమ్ హుళస్సేన్, క్వాజీ నూరుల్ హసన్ సోహన్, షక్ మహేదీ హసన్, రిషాద్ హుళస్సేన్, నసుమ్ అహ్మద్, ముస్తాఫిజుర్ రహమాన్, తన్‌జీమ్ ఎ హసన్, తన్‌జీమ్ ఎ హసన్.

**ఇటలీ టీ20 జట్టు:** వేన్ మాడ్సెన్ (కెప్టెన్), మార్కస్ కాంపోపియానో, జియాన్ పియరో మీడే, జైన్ అలీ, అలీ హసన్, క్రిషన్ జార్జ్, హ్యారీ మానెంటి, ఆంథోనీ మోస్కా, జస్టిన్ మోస్కా, సయ్యద్ నక్వీ, బెంజమిన్ మనేంటి, జస్‌ప్రీత్ సింగ్, గ్రాంట్ స్మత్స్, గ్రాంట్ స్మత్స్.

**నేపాల్ టీ20 జట్టు:** రోహిత్ పౌడెల్ (కెప్టెన్), దీపేంద్ర సింగ్ ఎయిరి, సందీప్ లామిచానే, కుశాల్ భు÷-టర్గ÷ల్, ఆసిఫ్ షేక్, సందీప్ జోరా, ఆరిఫ్ షేక్, బసీర్ అహ్మద్, సోంపాల్ కమీ, కరణ్ కెసి, నందన్ యాదవ్, గుల్షన్ ఝా, బి షేర్ రాజభమ్సి, లోకేశ్ రాజభంసీ, లోకేశ్

**కెనడా టీ20 జట్టు:** దిల్‌ప్రీత్ బజ్వా (కెప్టెన్), అజయ్‌వీర్ హుండాల్, అన్ష్ పటేల్, ధిల్లాన్ హెలిగర్, హర్ష్ ఠాక్రే, జస్కరన్‌దీప్ భట్టర్, కలీమ్ సనా, కన్వర్‌పాల్ తత్గూర్, నవనీత్ ధలీవాల్, నికోలస్ కిర్టన్, రవీందర్‌పాల్ సింగ్, సాద్ బిన్ యూజాఫ్రే, శివంబ్రా శర్మ, మోబ్రా షర్యస్ యువరాజ్ సమ్రా.

Printed, Published and Owned by Shaik Yacoob Pasha, at Sri Venkateshwara Printers. Published at 7-4-29, Medarabasti Kothagudem, Bhadradri Kothagudem Districrt-507 101, Districrt : Khammam Editor: Shaik Yacoob Pasha, RNI NO. TELTEL/2018/75419, e-mail: aksharamtsnews@gmail.com. Mobile : 9391690609